


## భక్తి శ్రద్ధలతో సుబ్రమణ్య షష్టి



సదుం ఫిబ్రవరి15ప్రభాతవార్త
మండల పరిధిలోని గార్గేయనది ఒడ్డున జైసీతారామ ఆశ్రమంలో వెలసిన శ్రీవల్లీదేవసేన సమేత సుబ్రమణ్యస్వామి ఆలయంలో గురువారం సుబ్రమణ్యషష్టి పూజలు భక్తి శ్రద్దలతో నిర్వహించారు. ప్రతిఏటా మాఘమాసంలో వచ్చే సుబ్ర మణ్యషష్టి చాలావిశేషమైనదిగా భావిస్తారని అర్చకులు వెంకటరమణ ఈసందర్భంగా ఏకాదశిను గురించి భక్తులకు వివరించారు. ఈ కార్యక్రమంలో ఆలయ అభివృద్ది కమిటీ చైర్మెన్ కృష్ణారెడ్డి, కమిటీ సభ్యుడు మేస్త్రీరాజన్న తదితరులు పాల్గొన్నారు. అదే విధంగా స్థానిక గాంధీరోడ్డులోని శ్రీసాయిబాబా మందిరంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఉదయం బాబాకు పాలాభిషేకం చేశారు. ఆలయ కమిటీసభ్యులు చిన్నమునస్వామి, మేస్త్రీ నాగబూషనం, గిరీష్‌రెడ్డి, ఉల్లిభాస్కర తదితరులు పాల్గొన్నారు.

## అమ్మవారి సేవలో జార్ఖండ్ గవర్నర్



తిరుచానూరు, ఫిబ్రవరి 15, ప్రభాతవార్త
తిరుచానూరు శ్రీ పద్మావతి అమ్మవారిని జార్ఖండ్ గవర్నర్ సిసి రాధాకృష్ణన్ దర్శించుకున్నారు. ఆయనను ఆలయ అధికారులు ఘనంగా స్వాగతించి దర్శన ఏర్పాట్లు చేశారు. అనంతరం ఆశీర్వాద మండపం వద్ద ఏఈఓ రమేష్, సూపరింటెండెంట్ మధుసూధన్ గవర్ణర్‌కు తీర్ధప్రసాదాలు అందజేసారు. ఈ కార్యక్రమంలో ఏవిఎస్ఓ శైలేంద్రబాబు పాల్గొన్నారు. దర్శన అనంతరం జార్ఖండ్ గవర్నర్‌ను బిజేపి నాయకులు జిల్లా సాంస్కృతిక విభాగం కన్వీనర్ గుండాల గోపినాధ్, తిరుపతి నార్త్ మండల అధ్యక్షులు ప్రభాకర్ నాయుడు, తూర్పు మండల ప్రధాన కార్యదర్శి తొండము నాటి సుబ్రమణ్యం రెడ్డి, తిరుచానూరు నాయకులు మణి తదితరులు గవర్నర్‌ను దుస్సాలవతో సత్కరించి అమ్మవారి చిత్రపటాన్ని అందజేసారు.

### పుంగనూరు చరిత్రలో మైలురాయి..

# సోలార్ ప్రాజెక్టు



పుంగనూరులో సోలార్ ప్రాజెక్టు ప్రారంభిస్తున్న మంత్రి పెద్దిరెడ్డి

పుంగనూరు, ఫిబ్రవరి 15 ప్రభాతవార్త :
నియోజకవర్గ అభివృద్దిని ఉన్నత దశకు తీసుకువెళ్ళే క్రమంలో సోలార్ పవర్ ప్రాజెక్టు ఒక మైలురాయి అని, పుంగనూరు అభివృద్ధికే జీవితం అంకితమని రాష్ట్ర మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి అన్నారు. గురువారం ఆయన నెడ్‌కాప్ అధ్వర్యంలో రూ.6 కోట్లతో నిర్మాణమైన ఒకమెగా వాట్ విదు ్యత్ ఉత్పాదక సోలార్‌ప్లాంట్‌ను ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ నియోజకవర్గ అభివృద్ధికి ఎన్ని గ్రహణాలు అడ్డువచ్చినా, ఉన్నతాభివృద్దిని సాధించే మార్గంలో ఆగే ప్రసక్తే లేదన్నారు. హంద్రీనీవా నుంచి కృష్ణమ్మ నీటిని పుంగనూరుకు తీసుకు రావడానికి చేసిన తన యత్నాలకుచంద్రబాబు గతంలో అనేక అడ్డంకులు సృష్టించారన్నారు. ఇపుడు ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి కృష్ణమ్మ జలాలను కుప్పంకు కూడా ఇస్తున్నారన్నారు. పుంగనూరు మున్సిపాలిటీకు అందుబాటులోనికి తీసుకువచ్చిన ఈసోలార్ పవర్ ప్రాజెక్టు ద్వారా ఏడాదికి రూ.1.20కోట్ల వరకు విద్యుత్ ఖరు ్చలు ఆదాఅవుతాయన్నారు. ఈప్రాజెక్టు 30 ఏళ్ళపాటూ సేవలందిస్తుందని వివరించారు. నెడ్‌కాప్‌మరియు విద్యుత్ అధికారుల సమన్వయంతో ఈప్రాజెక్టును నెలన్నర వ్యవధిలో పూర్తిచేసిన అధికారులను ఆయన అభినందించారు. అనంతరం ఆయన 33-11 కెవి సబ్‌స్టేషన్‌ను ప్రారంభించారు. కపాడమిట్టపల్లిలో టి అండ్ డి నిధులతో ట్రాన్స్‌ఫార్మర్ మరమ్మతు కేంద్రాన్ని ప్రారంభించారు. ఇదేరీతిలో ఆరడిగుంట, గోపిశెట్టిపల్లిలోరెండుసబ్‌స్టేషన్లనుప్రారంభించారు. గహసము దాయాల వద్దఉన్న 33కెవిలైన్‌లను మార్పుచేసే కార్యక్రమాలను ప్రారంభించారు. రాష్ట్రజానపదకళలఅకాడమీచైర్మన్‌కొండవీటి, ఎపిఎస్పీడిసిఎల్‌ఎఇఇ కృష్ణారెడ్డి, డైరెక్టర్ శివప్రసాద్, సిజిఎం చలపతి, పిఎంకే ఉడా ఛైర్మన్ వెంకటరెడ్డి, ఛైర్మన్ అలీంబాషా, కమీషనర్ నర్సింహ ప్రసాద్ రెడ్డి, పార్టీ నాయకులు, అధికారులు పాల్గొన్నారు.

## జూలో 'సింహం'తో ఆట

తిరుపతి, ఫిబ్రవరి 15ప్రభాతవార్త:
సింహంతో సెల్ఫీతీసుకోవాలనే చెలగాటమాడటంతో ఏకంగా ఆ సింహానికి వ్యక్తి బలయ్యాడు. ఈ దారుణ సంఘటన గురువారం మధ్యాహ్నం తిరుపతి ఎస్వీజూపార్కులో జరిగింది. నిత్యం సందర్శకుల సందడితో ఉండే ఎస్వీజూలో సింహాల ఎన్‌క్లోజర్స్ లోపలకు ఎవరికీ అనుమతి లేదు. ఈ నిబంధనలను ఉల్లంఘించి రాజస్థాన్‌కు చెందిన సందర్శకుడు ప్రహ్లాద్ గుర్జార్(38) గురువారం మధ్యాహ్నం సింహాలకు ఆహారాన్ని వేసే ప్రాంతం నుండి బోనులోకి దూకేశాడు. అప్పటికే మద్యంమత్తులో ఉన్నట్లు గుర్తించిన అక్కడే ఉన్న సందర్శకులకు తానో సింహబలుడు అనేలా సింహం వద్దకు వెళ్ళి సెల్ఫీతీసుకునేందుకు తొడ కొట్టాడు. బోనులో ఉన్న మగసింహం దొంగలపూర్ యువకుడిపై దాడిచేసింది. ఒంటిపై ఉన్న దుస్తులను చింపేసి మెడపై దాడిచేసి నోటకరిచింది. ఉన్నఫళంగా ప్రాణాలు కోల్పోయాడు. అందరూ భయంతో పరుగులు తీశారు. ఈ సంఘటనతో జూలోని సందర్శకులను బయటకు పంపారు.

# మనిషిని చంపేసింది



### నేటి మధ్యాహ్నం నుంచి

# షార్‌లో కౌంట్‌డౌన్

## రేపే జిఎస్ఎల్‌వి ఎఫ్14 ప్రయోగం
## ఇన్‌శాట్ 3డిఎస్ ఉపగ్రహంపై శాస్త్రవేత్తల దృష్టి



శ్రీహరికోట (తడ), ఫిబ్రవరి 15 ప్రభాతవార్త
శ్రీహరికోట మరో రాకెట్‌ప్రయోగానికి సిద్ధమైంది. జిఎస్ఎల్‌వి ఎఫ్14ను శనివారం సాయంత్రం 5.35 గంటలకు ప్రయోగిస్తున్నారు. ఇన్‌శాట్ 3డిఎస్ ఉపగ్రహం ఒక్కటే ఈ రాకెట్ ద్వారా అంతరిక్షంలోకిప్రవేశించనుంది. గతంలో ఎన్నోసార్లు ఎక్కువ ఉపగ్రహా లను ఒకే రాకెట్ మోసుకెళ్లిన సందర్భాలున్నాయి. అయితే జిఎస్ఎల్‌వి తరహా ప్రయోగాలలో మాత్రం సాధ్యమైనంత వరకు ఒకే ఉపగ్రహాన్ని ప్రయోగిం చడం ఆనవాయితీ. 2274 కిలోల బరువు ఉన్న భారత సమాచార ఉపగ్రహంఇన్‌శాట్ 3డిఎస్‌ను ఈ రాకెట్ ద్వారా ప్రయోగిస్తు న్నారు. వాతావరణంలో మార్పు చేర్పు లను, ప్రకృతి వైపరీత్యాలను ముందుగానే పసిగట్టడానికి ఈఉపగ్ర హం విలువైన సేవలందిస్తుందని శాస్త్రవేత్తలుపేర్కొన్నారు. ఇటువంటి కీలక ఉపగ్రహ ప్రయోగం కావడంతో ఇస్రో సీనియర్ శాస్త్రవేత్తలు సైతం ఈ ప్రయోగంపై దృష్టి పెట్టారు. షార్‌లో రెండవ ప్రయోగ నుంచి నింగికి ఎగరడానికి రాకెట్ సిద్ధంగా ఉంది. ముందస్తు సమావేశాలు ముగించుకొని కౌంట్‌డౌన్‌కు సిద్ధమవుతోంది.

## పొత్తులపై అధిష్టాన నిర్ణయమే..
### పురంధేశ్వరి



-పురందేశ్వరిని సత్కరిస్తున్న దృశ్యం

శ్రీకాళహస్తి, ఫిబ్రవరి 15 ప్రభాతవార్త
రాష్ట్రంలో బిజెపిని బలోపేతం చేయడమే లక్ష్యమని పొత్తులపై అధిష్టాన నిర్ణయమే ప్రధానమని రాష్ట్ర బిజెపి అధ్యక్షురాలు దగ్గుబాటిపురందేశ్వరి అన్నారు. నెల్లూరు జిల్లాలో జరిగే ఏడు జిల్లాల పధాదికారుల సమావేశానికి హజరు కావడానికి రేణిగుంట విమానాశ్రయం నుంచి నెల్లూరు వెళ్తూ మార్గమద్యలో శ్రీకాళహస్తి ఏపిసీడ్స్ వద్ద బిజెపి రాష్ట్ర అధ్యక్షులు పురందేశ్వరికి ఘనస్వాగతం లభించింది బిజెపి రాష్ట్ర కార్యదర్శి కోలా.ఆనంద్ సారధ్యంలో బిజెపి నాయకులు భారీపూలమాలతో సత్కరించి శివయ్య తీర్థప్రసాదాలు అందించారు. శ్రీకాళహస్తి నుంచి ఈసారి బిజెపి తరపున కోలా.ఆనంద్‌కు అవకాశం కల్పించాలని ఎన్నికల్లో తాము ఆనంద్‌ను గెలిపించి అసెంబ్లీకి పంపిస్తామని పురందేశ్వరికి తెలిపారు. ఈసంద్భంగా పాత్రికేయులతో మాట్లాడుతూ రాష్ట్రంలో అరాచక పాలన సాగుతోందని అవినీతి రహిత పాలన తెచ్చేందుకు కృషిచేస్తున్నట్లు వివరించారు. ప్రస్తుతం రాష్ట్రంలో బిజెపిని సంస్థాగతంగా బలోపేతం చేయడమే లక్ష్యంగా కృషి చేస్తున్నట్లు పేర్కొన్నారు. కార్యక్రమంలో నాయకులు మేళాగారం సుబ్రమణ్యంరెడ్డి, గరికపాటిరమేష్‌బాబు, డిల్లీకుమార్, శైలజ, అమర్‌నాధ్ తదితరులు పాల్గొన్నారు.

# సిఎం జగన్... మైనార్టీల పక్షపాతి
### పర్యాటక శాఖ మంత్రి ఆర్.కె.రోజా



పుత్తూరు, ఫిబ్రవరి 15 ప్రభాతవార్త :
ముఖ్యమంత్రి జగన్మోహనరెడ్డి మైనార్టీల పక్షపాతి అని రాష్ట్ర పర్యాటక శాఖ మంత్రి ఆర్.కె.రోజా అన్నారు. రాష్ట్రంలో ముస్లిమ్‌లను ఆర్థికంగా, సామాజికంగా, రాజకీయంగా ప్రోత్స హించి వారిలో పేదరిక నిర్మూలనకు సిఎం కృషి చేస్తున్నారన్నారు. గతంలో చంద్రబాబు, ప్రస్తుత జగన్ పాలనలో ముస్లిమ్‌లకు ఏం ప్రయోజనం కలిగిందో పోల్చి చూసుకుంటే ఈ విషయం అర్ధమవుతుందన్నారు. గురువారం పట్టణంలో రూ. 2.41 కోట్లతో నిర్మించిన షాదీమహల్‌ను డిప్యూటీ ముఖ్యమంత్రి అంజాద్ బాషా, శాసనమండలి డిప్యూటీ ఛైర్మన్ జకియా ఖాన్‌లతో కలిసి ఆమె ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ చంద్రబాబు క్యాబినెట్‌లో మైనార్టీ వర్గానికి చెందిన మంత్రి లేరని, దానిని బటే ్ట ఆయనకు మైనార్టీలపై ఎంత ప్రేమ వుందో అర్ధమవుతోందన్నారు. జగన్ ప్రమాణ స్వీకారం చేసిన మొదటి నుంచి ఇప్పటి వరకూ ముస్లిమ్ వర్గానికి చెందిన అంజాద్ బాషాను డిప్యూటీ సిఎంగా కొనసాగిస్తున్నారని తెలిపారు. దేశంలోనే ఒక్క ఆంధ్రప్రదేశ్‌లో మాత్రమే ముస్లిమ్ వర్గానికి చెందిన వ్యక్తి డిప్యూటీ సిఎంగా వున్నారన్నారు. అలాగే ముస్లిమ్ వర్గానికి చెందిన జకియా ఖాన్‌ను శాసనమండలి డిప్యూటీ ఛైర్మన్‌గా చేసిన ఘనత జగన్‌కే దక్కుతుందని తెలిపారు. ఎమ్మెల్యేలుగా నలుగురిని గెలిపించడమే కాదని, ముగ్గురు ముస్లిమ్‌లకు ఎమ్మెల్సీలుగా అవకాశం కల్పించిన వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ మైనార్టీల పార్టీ అని పేర్కొన్నారు. ముస్లిమ్ మహిళల వివాహం కోసం వైఎస్సార్ షాదీ తోఫా అమలు చేస్తున్నారన్నారు. ముస్లిమ్‌లు అన్ని విధాలా అభివృద్ధి చెందాలంటే మళ్లీ జగనన్న ముఖ్యమంత్రి కావాలని తెలిపారు. ముందుగా డిప్యూటీ సిఎం, మంత్రి, శాసనమండలి డిప్యూటీ ఛైర్మన్‌లకు ముస్లిమ్ పెద్దలు, వైకాపా నాయకులు గజమాలతో ఘన స్వాగతం పలికారు. కార్యక్రమంలో మైనార్టీ ఫైనాన్స్ కార్పొరేషన్ రాష్ట్ర డైరక్టర్ వి.ఎం.మాహీన్, మునిసిపల్ ఛైర్మన్ ఎ.హరి, వైస్ ఛైర్మన్ డి.జయప్రకాశ్ (చిట్టి), పలువురు వైకాపా ప్రజా ప్రతినిధులు, నాయకులు పాల్గొన్నారు.

### శ్రీకాళహస్తీశ్వరాలయ ఇఓగా
## నాగేశ్వరరావు బాధ్యతలు స్వీకరణ



శ్రీకాళహస్తి, ఫిబ్రవరి 15 ప్రభాతవార్త
శ్రీకాళహస్తీశ్వరాలయ కార్యనిర్వహణాధికారిగా ఎస్‌వి నాగేశ్వరరావు గురువారం బాధ్యతలు స్వీకరించారు. ఆయనకు భారీ ఎత్తున స్వాగతం పలికారు. ఆయనకు ఇక్కడ మూడు నెలల పాటు ఫుల్ అడిషనల్ చార్జి ఇఓగా పని చేసిన కె.యస్.రామారావు బాధ్యతలు అప్పగించారు. ఆయనకు మొదట దక్షిణ గోపురం వద్ద వేదపండితులతో స్వాగతం పలికారు. ఆలయంలోని స్వామి అమ్మవార్లను దర్శించుకున్న ఆయనకు గురుదక్షిణామూర్తి ఆలయం వద్ద వేదపండితులు ఆశీర్వదించారు. ఆయనతో పాటు ఎపిఎన్‌జిఓ అధ్యక్షులు చెంచురత్నం యాదవ్ స్వాగతం పలికారు. తరువాత నాగేశ్వరరావు ఇఓ చాంబర్‌లో బాధ్యతలను కె.యస్.రామారావు నుంచి బాధ్యతలు స్వీకరించారు. పౌరోహితులు అర్థగిరి స్వామి వేదమంత్రాలను పఠిస్తుండగా బాధ్యతలు స్వీకరించారు. తరువాత ఆయన సిబ్బందితో సమీక్షించారు. ఈ సమీక్షలో డెప్యూటీ ఇఓ వెంకటసుబ్బయ్య, ఎసి మల్లికార్జున్ ప్రసాద్, ఎఇఓలు ఎన్ ఆర్ కృష్ణారెడ్డి, ధనపాల్, లోకేష్‌రెడ్డి, ఇఇ నూకారత్నం, డిఇఇ శ్రీనివాసులురెడ్డి, ఎఇఇ వేణుగోపాల్, అలయ ప్రధానార్చకులు సంబంధం గురుకుల్, కరుణాకర్‌గురుకుల్‌లు పాల్గొన్నారు.

## మల్లంగుంటలో దారుణ హత్య



మృతి చెందిన నిరంజన్ ఫైల్ ఫోటో

తిరుపతి క్రైం, ఫిబ్రవరి 15, ప్రభాతవార్త
తిరుపతి రూరల్ పోలీస్ స్టేషన్ పరిధిలోని మల్లంగుంట ఓ వెంచర్‌లో ఓ వ్యక్తిని దారుణంగా హత్య చేసిన సంఘటన చోటు చేసుకుంది. మృతుడు బైరాగి పట్టెడకు చెందిన నిరంజన్‌గా పోలీసులు గుర్తించారు. పాత కక్షల వల్లే హరిజనవాడకు చెందిన సోము అనే వ్యక్తి కత్తితో హత్య చేసినట్లు సమాచారం. సంఘటనా స్థలంలో మృతుడు మద్యం సేవించినట్లు తెలిపారు. విషయం తెలుసుకున్న తిరుపతి రూరల్ ఎస్ఐ తమీమ్ అహ్మద్, ఎస్ఐ షేక్షావలి సిబ్బందితో కలిసి విచారణ చేస్తున్నట్లు పోలీసులు వెల్లడించారు.

## అధికారులు అప్రమత్తంగా విధులు నిర్వర్తించాలి
### జిల్లా కలెక్టర్ డా. జి. లక్ష్మీ షా



తిరుపతి కార్పొరేషన్, ఫిబ్రవరి 15, ప్రభాతవార్త
పార్లమెంటరీ స్టాండింగ్ కమిటీ హోం అఫైర్స్ బృందం తిరుమల తిరుపతి పర్యటనకు విధులు కేటాయించబడిన అధికారులు అప్రమత్తంగా విధులను నిర్వర్తించాలని సంబంధిత అధికారులను జిల్లా కలెక్టర్ డా. జి. లక్ష్మీ షా ఆదేశించారు. గురువారం స్థానిక కలెక్టరేట్ సమావేశ మందిరంలో జెసి శుభం బన్సల్, అదనపు ఎస్పీ కులశేఖర్‌లతో కలిసి అధికారులతో సమీక్ష నిర్వహించి మాట్లాడుతూ ఈ నెల ఫిబ్రవరి 19, 20వ తేదీలలో పార్లమెంటరీ స్టాండింగ్ కమిటీ హోం అఫైర్స్ బృందం రాజ్యసభ, లోక్ సభ నుండి మొత్తం 30 మంది సభ్యుల బృందం తిరుమల తిరుపతి పర్యటనకు ఆన్ ది స్పాట్ విపత్తు నిర్వహణపై స్టడీ కొరకు రానున్న నేపథ్యంలో పకడ్బందీ ఏర్పాట్లు ఉండాలని, విధులు నిర్వర్తించాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. కమిటీ బృందం ప్రముఖ పుణ్య క్షేత్రమైన తిరుమల శ్రీవారి ఆలయం ఆన్‌ది స్పాట్ విపత్తు నిర్వహణపై స్టడీ చేయనున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎస్డిసి భాస్కర్ నాయుడు, రామ్మోహన్ డిఎఫ్ఓ రమణయ్య, డిఎంహెచ్ఓ శ్రీహరి, జిల్లా పర్యాటక శాఖ అధికారి రూపేంద్రనాధ్ రెడ్డి, జిల్లా రవాణా శాఖ అధికారి ఆదినారాయణ రెడ్డి, డిఐపిఆర్ఓ బాలకొండయ్య, టిటిడి అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## ఎన్నికల విధులను సమర్ధవంతంగా నిర్వహించాలి
### బెటాలియన్స్ డిఐజి బి. రాజకుమారి



వెంకటగిరి టౌన్, ఫిబ్రవరి 15, ప్రభాతవార్త
త్వరలో జరిగే ఎన్నికలను సమర్ధవంతంగా నిర్వహించాలని ప్రత్యేక పోలీస్ బెటాలియన్స్ డిఐజి రాజకుమారి కోరారు. స్థానిక ఏపీఎస్పీ 9వ బెటాలియన్స్ వార్షికతనిఖీచేసి ఎన్నికలవిధులను సమర్ధవంతంగా నిర్వహించాలని సూచించారు. 9వబెటాలియన్ సిబ్బంది పనితీరు బాగుందని అభినందించారు. ఈ కార్యక్రమంలో కమాండెంట్ ప్రకాష్, అడిషనల్ కమాండెంట్ అరుణ్ బోస్, అసిస్టెంట్ కమాండెంట్స్ ఎంఎల్ మనోహర్, ఆనంద్ కన్నా, రామకృష్ణ, ఏవో చంద్రమౌళి, డాక్టర్స్ శేషమ్మ, కిరణ్ ప్రసాద్, సిబ్బంది పాల్గొన్నారు.

## పండగ చేసుకుంటున్న ట్యాంకర్ల నీటి సరఫరా దారులు
### - ఖాతాల్లో పడ్డ నగదు.. బ్యాంకులకు పరుగులు

కుప్పం, ఫిబ్రవరి 15 ప్రభాతవార్త
కుప్పం, పలమనేరు నియోజకవర్గాల్లో ట్యాంకర్లతో నీటిని సరఫరా చేసిన వైఎస్సార్సీ నేతలు, కార్యకర్తలు పండగ చేసుకుంటున్నారు. గురువారం ఉదయం నుంచే వారి బ్యాంకు ఖాతాల్లో నగదు జమ అయినట్లు ఫోన్లకు మెసేజ్‌లు అందడంతో ఎగిరి గంతేశారు. వెంటనే బ్యాంకులకు పరుగులు తీశారు. కుప్పం నియోజకవర్గంకు సంబంధించి 17 కోట్లు, పలమనేరు నియోజకవర్గానికి సంబంధించి సుమారు 14 కోట్లు మొత్తం 31 కోట్ల మేర బిల్లులు నీటి సరఫరాదారులకు జమ అయినట్లు సమాచారం. గత నాలుగేళ్లుగా బిల్లులు అందక నీటి సరఫరాదారులు అయిన వైకాపా నేతలు, కార్యకర్తలే తిరుగుబాటు చేశారు. ప్రభుత్వం స్పందించి గురువారం ఉదయం కల్లా నీటి సరఫరాదారులకు బిల్లులు మంజూరు అయినట్లు మేసెజ్‌లు రావడంతో వారు ఆనందంతో ఉబ్బితబ్బియ్యారు.

# ఆరోగ్య ప్రదాయుడు.. ఆదిత్యాయుడు

### తిరుచానూరు శ్రీ సూర్యనారాయణస్వామి ఆలయ పురాణం..విశిష్టత !!
### నేడు రథసప్తమి



శ్రీసూర్యనారాయణ స్వామి వారి ఆల యం, ఇన్‌సెట్‌లో స్వామివారు

(తిరుచానూరు, ప్రభాతవార్త )
తిరుచానూరు శ్రీ పద్మావతి అమ్మవారి ఆలయం ఎంత విశిష్టమైందో అదే గ్రామంలో పద్మా వతి సరోవరానికి తూర్పున సాక్షాత్తూ శ్రీ వెంకటేశ్వరస్వామివారిచే ప్రతిష్టించి, పూజించబడి పద్మావతి అమ్మవారు ఆవిర్భావానికి ప్రధానకారకులైన శ్రీసూర్యనారాయణ స్వామి వారి ఆల యం కూడా చాలా విశిష్టమైన ఆలయం. మన ప్రకృతికి, ప్రజలకు నేరుగా సాక్షాత్కరిస్తూ జీవి మనుగడకు, మానవాళి, పశుపక్ష్యాదులకు తన కిరణాలతో ఆహారాన్ని, ఆరోగ్యాన్ని ప్రసాదించే ప్రత్యక్షదైవంసూర్యభగవానులు. ఈనెల ఫిబ్రవరి 16న (శుక్రవారం)సూర్యభగవానుడి జయంతి సందర్భంగా అమ్మవారి ఆలయంలో రథసప్తమి వేడుకలు వైభవోపేతంగా జరగనున్నాయి. ఈ సందర్భంగా సూర్యభగవానుడి ఆలయ స్థలపురాణం, ఆలయ విశిష్టతలపై "ప్రభాతవార్త" ప్రత్యేక కథనం..

#### స్థల పురాణం :

ఒకానొక రోజు వైకుంఠంలో శ్రీ మహావిష్ణువు, శ్రీమహాలక్ష్మి దంపతులు ఏకాంతంగా ఉన్న సమ యంలో భృగుమహర్షి అక్కడకు చేరుకుంటారు. ఆసమయంలో లక్ష్మీదేవి నివాస స్థ లం అయిన శ్రీవారి వక్షస్థలంతో పాదపీడనం చేసిన భృగుమహర్షికి ఎక్కువ ఆదరణ కలిగిస్తూ తనను విస్మ రించిన కారణంగా శ్రీ మహాలక్ష్మిదేవి వైకుంఠాన్ని వీడి పాతాళలోకం చేరుకుంటారు. అక్కడ కపిల మహర్షిచే పూజలందుకుంటూ వేల సంవత్స రాలు గడిపారు. ఆ తర్వాత అగస్త్య మహర్షి తపస్సు ఫలితంగా కొల్లాపూర్‌లో లక్ష్మీదేవిగా అర్చావతారంలో ఆవిర్భవించారు. అదే సమ యంలో స్వామివారు కూడా కలియుగంలో అర్చావతారంలో ఆవిర్భవించాల్సి న సమయం ఆసన్నమైంది. అయితే అమ్మవారు లేక ఇది సాధ్యం కాదని తెలిసి వైకుంఠాన్ని వీడి భూలోకాన అనేక ప్రాంతాలు తిరిగి కొల్లాపూర్ చేరుకుంటారు. అక్కడ అర్చతారూపంలోని లక్ష్మీదేవిని చూసి అనేక సంవత్స రాలు తపస్సు ఆచరించారు. ఎంత ప్రార్థించినా లక్ష్మీదేవి దర్శనం లభించలేదు. అమ్మవారి దర్శనం కోసం ఎంతగానో తపిస్తున్న స్వామివారిని ఉద్దేశించి ఒక అశరీరవాణి వినిపిస్తుంది. ఓ శ్రీహరి.. నీకు మహాలక్ష్మి దర్శనం కావాలంటే కృష్ణవేణి నదికి దక్షిణ దిక్కున 22 యోజనాల దూరంలో సువర్ణముఖీ నది ఉన్నది. ఆనది సమీపాన ఉత్తర ప్రాంతంలో ఒక సరోవరం నిర్మించు. ఆ సరోవరాన్ని దేవలోకంనుంచి పద్మాలు తెప్పించి నాటుము. అనంతరం ఏకాక్షర మంత్రంతో స్వర్ణపద్మాలతో లక్ష్మీదేవిని పూజించు. ఒకానొక స్వర్ణకమలంనందు కన్యగా లక్ష్మీదేవి నీకు ప్రత్యక్షము కాగలదు. కనుక వెంటనే సువర్ణముఖీ నదీ తీరానికి చేరుకుని తపస్సు చేయమని అశరీరవాణి వినిపిస్తుంది.

శ్రీ మహావిష్ణువు తపస్సు ఆచరించడానికి వచ్చి బంగారు పద్మాలతో వికసిస్తున్న సువర్ణముఖీ నదిని చూసి పద్మ సరోవరానికి తూర్పున కమల బాంధవుడు శ్రీ సూర్యనారాయణస్వామిని అర ్చనా రూపంలో ప్రతిష్టించి నియమనిష్టలతో 12 సం॥రాలు శ్రీమహాలక్ష్మిని గూర్చి తపస్సు ఆచరించారు. 13సం॥లో కార్తీక మాసాన (తమిళ) శుక్లపక్ష పంచమి, ఉత్తరాషాఢ నక్షత్రాన శుక్రవారం నాడు మంత్రము అను పేరుగల ముహూర్తాన పద్మసరోవరంలో సూర్య కిరణాలు ప్రకాశం వల్ల బంగారు పద్మంలో శ్రీ పదా ్మవతి దేవి ఆవిర్భవించారు. అమ్మవారి దర ్శనం కోసం కలియుగ ప్రత్యక్ష దైవం అయిన శ్రీ వెంకటేశ్వరస్వామి వారిచే ప్రతిష్టించి అర్చించబడిన స్వామి వారే ఈ సూర్యనారాయణస్వామి.

### ఆదిత్యుని దర్శనం పూర్వజన్మ సకృతం : ఆలయ అర్చకులు సాయిస్వామి



తిరుచానూరు సూర్యనారాయణస్వామికి ఎల్లవేళలా అర్చిస్తూ స్వామివారి నిత్య కైంకర్యాలు చేస్తున్న అర్చకుల్లో సాయిస్వామి ఒకరు. స్థల పురాణం గురించి ఆయన మాటల్లోనే.. శ్రీ పద్మావతి అమ్మవారు ఆవిర్భావానికి ప్రధాన కారణమైన వారు శ్రీ సూర్యనారాయణస్వామి. కనుక తిరుచానూరు ఆలయం భాస్కర క్షేత్రంగా కూడా ఖ్యాతి గడించింది. ఈ స్వామివారు ఏడు అడుగుల ఎత్తులో శిలామయ అర్చామూర్తిగా వేంచేసి ఉన్నారు. మరెక్కడా ఇలాంటి మూర్తిని మనం చూడలేము. 1866లో మహంతుల వారి కాలంలో శ్రీ సూర్యనారాయణస్వామి వారి ఆలయ జీర్ణోద్ధారణ గావించారు. శ్రీ సూర్యనారాయణస్వామివారిని దర్శించడం మన పూర్వజన్మసుకృతం మరియు ఆరోగ్య ప్రదాయం.

# నేటి ఉత్సవాలకు పటిష్ట భద్రత

### -భక్తిభావంతో విధులు నిర్వహించండి
### -బందోబస్తు సిబ్బందికి ఎస్‌పి మల్లిక గర్గ్ నిర్ధేశం

తిరుమల, ఫిబ్రవరి 15ప్రభాతవార్తప్రతినిధి:
ఏడుకొండల్లో నేటి ఉదయం నుండి రాత్రి వరకు జరిగే ఏడువాహనసేవల (రథసప్తమి)వీక్షణకు విచ్చేసే భక్తుల భద్రతకు పటిష్ట చర్యలు తీసుకున్నట్లు తిరుపతి జిల్లా ఎస్‌పి మల్లిక గర్గ్ తెలిపారు. బందోబస్తు విధుల్లో ఉన్న పోలీసులు భక్తిభావంతో విధులు నిర్వహించి, భక్తులతో మర్యాదపూర్వకంగా సహనంగా మెలగాన్నారు. అన్ని ప్రాంతాల్లో భక్తులకు సకల సౌకర్యాలు కల్పించారని, ప్రశాంతంగా గ్యాలరీల్లోకి చేరుకునేలా తిరిగి బయటకు వెళ్ళేలా చూడాలన్నారు. భద్రత పరంగా తిరుమల, తిరుపతిలో అన్ని జాగ్రత్తలు తీసుకుంటున్నామన్నారు. నేటి ఉదయం నుండి రాత్రి వరకు జరిగే వాహనసేవలతో బాటు మధ్యాహ్నం పుష్కరిణిలో జరిగే చక్రస్నాన మహోత్స వం ప్రశాంతంగా చూడాలన్నారు. రథసప్తమి పర్వదినం ఏర్పాట్లు, భక్తుల భద్రత, వాహనసేవల వీక్షణకు విచ్చేసే భక్తులకు సమాచారం అంశాలపై బందోబస్తు పోలీసులకు గురువారం సాయంత్రం ఎస్‌పి గర్గ్ తిరుమలలో దిశానిర్ధేశం చేశారు.

అదనపు ఎస్‌పిలు వెంకట్రావు, కులశేఖర్, విమలకుమారి, రాజేంద్ర, శివరామిరెడ్డి, డిఎస్పీలు, టిటిడి విజిలెన్స్ విభాగం, తిరుమల సిఐలు విజయకుమార్, సత్యనారాయణ, పూర్వపు సిఐ పి.జగన్మోహ న్‌రెడ్డితో కలసి ఎస్‌పి గర్గ్ బందోబస్తు సిబ్బందికి సూచనలు చేశారు. అత్యవసర సమయాలలో సమయస్పూర్తిగా వ్యవహరించాలన్నారు.

## లబ్దిదారులకు సకాలంలో సిమెంట్, బిల్లులు అందించరా..?

**- మండల మీట్‌లో సభ్యుల ఆ గ్రహం**



రామకుప్పం, ఫిబ్రవరి 15 ప్రభాతవార్త

గృహ నిర్మాణ శాఖ అధికారులపై మండల మీట్‌లో సభ్యులు ఆగ్రహం వ్యక్తం చేశారు. గురువారం ఎంపిపి సుబ్రమణ్యం అధ్యక్షతన మండల సర్వసభ్య సమావేశం జరిగింది. ఈసందర్భంగా సభ్యులు మాట్లాడుతూ జగనన్న కాలనీల్లో ఇళ్ల నిర్మాణాలు చేపడుతున్న లబ్దిదారులకు హౌసింగ్ అధికారులు సకాలంలో సిమెంటు, బిల్లులు చెల్లించక నిర్లక్ష్యం చూపుతున్నారన్నారు. అధికారులు పనితీరు మార్చుకోవాలని సూచించారు. ఎంపిపి మాట్లాడుతూ మండలంలో గడపగడపకు కార్యక్రమం నిధులు 3.20కోట్లు మంజూరు కాగా గ్రామాల్లో సిసి రోడ్లు, వీధిలైట్లు, డ్రైనేజీల నిర్మాణాలు కల్పిస్తున్నట్లు తెలిపారు. అలాగే ట్యాంకర్లతో తాగునీటిని సరఫరా చేసిన వారికి 3.70కోట్లు వారి బ్యాంకు ఖాతాల్లో జమ అవుతున్నట్లు తెలిపారు. సమావేశంలో జడ్పీటిసి నితిన్‌రెడ్డి, కన్వీనర్ బాబురెడ్డి, కో కన్వీనర్ చంద్రారెడ్డి, ఎంపిటిసిలు మంజునాథ్, సౌమ్య, తజముల్ బాష, వేణుగోపాల గౌడు, సర్పంచులు మురళి, రాజగోపాల్, ఎంపిడిఒ రాధాకృష్ణ, డిటి దిలీప్‌కుమార్, అధికారులు పాల్గొన్నారు.

## అనుమతులు లేకుండా లేఔట్లు వేస్తే చర్యలు



శాంతిపురం, ఫిబ్రవరి 15 ప్రభాతవార్త

కెనమాకులపల్లి పంచాయతీ పరిధిలో అనుమతులు లేకుండా లేఔట్లు వేస్తే చర్యలు తీసుకుంటామని సర్పంచ్ ఎవి జయరాం పేర్కొన్నారు. గురువారం వెంకటేపల్లి, ఎద్దులపల్లి ప్రాంతాల్లో అనుమతులు లేకుండా వేసిన లేఔట్ల వద్ద పంచాయతీ కార్యదర్శి అశ్వత్ నారాయణ అధ్వర్యంలో హెచ్చరిక బోర్డులు ఏర్పాటుచేశారు. అనుమతులు లేని లేఔట్లలో ఎవరై నా ఇళ్లు నిర్మించుకున్నా తగు వసతులు కల్పించడం కుదరదన్నారు. ప్రజలు కూడా అక్రమ లేఔట్లలో స్థలాలు కొని మోసపోరాదని కోరారు. ప్రభుత్వ నిబంధనల మేరకు లేఔట్ల యజమానులు తప్పక పంచాయతీ అనుమతులు పొందాలని సూచించారు.

## కేంద్రమంత్రి షెకావత్‌ను కలిసిన బిజెపిరాష్ట్రనేత అయూబ్‌ఖాన్.

పెద్దపంజాణి ఫిబ్రవరి 15 ప్రభాతవార్త :



కేంద్రజలవనరుల శాఖమంత్రి గజేంద్రసింగ్ షెకావత్‌ను గురువారం దేశరాజధాని డిల్లీలో రాష్ట్ర మైనారటినేత పుంగనూరుకు చెందిన అయుబ్‌ఖాన్ మర్యాదపూర్వకంగా కలిసారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పెద్దపంజాణి మండలం శ్రీరామాపురం కాలనీలో దాదాపు యాభై కుటుంబాలు నివాసముంటున్నాయని అయితే అక్కడ ఎలాంటి మౌలిక వసతులులేక ప్రజలు అవస్థలు పడుతున్నారని ఆయన కేంద్రమంత్రికి వివరించారు. రోడ్డు, డ్రైనేజి సౌకర్యంలేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని చిత్తూరు ఎంపి రెడ్డెప్ప నిధులతో ఆప్రాంతాన్ని అభివృద్దిచేయాలని కేంద్రమంత్రిని కోరారు. అలాగే ఆ ప్రాంతానికి నరేంద్రమోడి నగర్ పేరుపెట్టేలా జిల్లాకలెక్టర్‌కుతగు ఉత్తర్వులు జారీచేయాలని కోరారు. దీనిపై కేంద్రమంత్రి సానుకూలంగా స్పందించినట్లు అయూబ్‌ఖాన్ తెలిపారు.

## బోయకొండ అభివృద్ధి పాదిలోకి " గంగమ్మ ఉద్యానవనం "

**- మంత్రి పెద్దిరెడ్డిచే అట్టహాసంగా ప్రారంభం**

బోయకొండ(చౌడేపల్లి), ఫిబ్రవరి 15 ప్రభాతవార్త



శక్తిక్షేత్రం బోయకొండ అభివృద్ధి పాదిలోకి మరో అస్త్రం చేరుకొంది. అమ్మవారి పాదాల చెంత అటవీశాఖ ఆధ్వర్యంలో నిర్మాణం చేపట్టిన ఎకో పార్కును గురువారం రాష్ట్ర మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి అట్టహాసంగా ప్రారంభించారు. కొండకింద అటవీశాఖ పరిధిలోని 120ఎకరాల స్థలంలో 10ఎకరాల్లో పలు కార్యక్రమాలు చేపట్టారు. పిల్లల కోసం ఆటబొమ్మలు, పార్కు, 30రకాల మొక్కలను నాటి ప్రకృతి అందాలు కనబడేలా సర్వాంగ సుందరంగా గంగమ్మ వనాన్ని తీర్చిదిద్దారు. మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి బోయ కొండ గంగమ్మ ఉద్యానవనాన్ని ప్రారంభించి ప్రసంగిస్తూ శక్తిస్వరూపిణీ బోయకొండ గంగమ్మ ఆలయంలో రాబోయే 40యేళ్ళ అభివృద్ధిని అమ్మవారు తమ వద్ద చేయించుకొన్నారన్నారు. చిత్తూరు ఎంపి ఎన్.రెడ్డెప్ప, వైకాపా రాష్ట్ర కార్యదర్శి పెద్దిరెడ్డి, డిఎఫ్ఒ చైతన్యకుమార్‌రెడ్డి, ఫారెస్టు రేంజర్ బాలకృష్ణారెడ్డి, బోయకొండ ఛేర్మన్ నాగరాజరెడ్డి, ఇఒ చంద్రమౌళి, ఎంపిపి గాజుల రామమూర్తి, వైకాపా మండలాధ్యక్షుడు కూరపర్తి అంజిబాబు, ఉపాధ్యక్షులు నరసింహులుయాదవ్, సుధాకర్‌రెడ్డి, సింగిల్‌విండో, హెచ్‌డిఎస్ ఛేర్మన్లు రవిచంద్రారెడ్డి, కె.కళ్యాణ్‌భరత్, చిత్తూరు జిల్లా సేవాదళ్ కార్యదర్శి హరీష్‌రాయల్, బోయకొండ ధర్మకర్తల మండలి సభ్యుడు పవన్‌కుమార్‌రాయల్, చౌడేపల్లి సర్పంచు శ్రీరామ్ భరత్‌వరుణ్, మాజీ ఎంపిపి ఆడెం రుక్మిణమ్మ, లడ్డు రమణ, రఘు, డిష్‌సూరి, అరుణ, వైకాపా నాయకులు పాల్గొన్నారు.

## మున్సిపల్ ఛైర్మన్ డా॥సుధీర్‌చే ఆర్థికసాయం



కుప్పం, ఫిబ్రవరి 15 ప్రభాతవార్త

మున్సిపల్ పరిధి 14 వార్డుకు చెందిన సీనియర్ నేత, వాటర్‌మెన్ భాస్కర్ తండ్రి వెంకటేష్ (చాన్ బాషా) గురువారం మృతి చెందారు. ఈయన మృతి పట్ల మున్సిపల్ ఛైర్మన్ డా॥ సుధీర్, వైస్ ఛైర్మన్ మునస్వామి ప్రగాఢ సంతాపం వ్యక్తం చేశారు. ఎమ్మెల్సీ భరత్ సూచనలమేరకు అంత్యక్రియల నిమిత్తం మున్సిపల్ ఛైర్మన్ డా॥ సుధీర్ పదివేల ఆర్థికసాయం అందించారు. కార్యక్రమంలో స్థానిక నేతలు పాల్గొన్నారు.

## రెండోరోజు కొనసాగిన ఆర్టీసీ ఎన్ఎంయుఎ ఉద్యోగుల నిరసన



కుప్పం, ఫిబ్రవరి 15 ప్రభాతవార్త

వివిధ డిమాండ్ల సాధన కోసం ఆర్టీసీ ఎన్ఎంయుఎ ఉద్యోగులు తమ నిరసనను రెండో రోజు కొనసాగించారు. జిల్లా అధ్యక్షుడు వేలు, డిపో వర్కింగ్ అధ్యక్షుడు ప్రసాద్ కుమార్, డిపో కార్యదర్శి జయపాల్ మాట్లాడుతూ 12వ పిఆర్‌సిలో ఐఆర్ 30శాతం వెంటనే చెల్లించాలని డిమాండ్ చేశారు. 2023సం॥కు రెండు డిఎలు ఇవ్వాలని, అన్ని నెట్వర్క్ హాస్పిటల్స్‌లో ఇహెచ్ఎస్ కార్డు ద్వారా నగదు రహిత వైద్యం అందించాలన్నారు. సిపిఎస్‌ను రద్దు చేసి ఓపిఎస్ విధానం అమలు చేయాలన్నారు. దిలీప్‌కుమార్, రాజా, జయశంకర్, బాష, భాస్కర్, రమణ, శెట్టి, యువరాజు, వెంకటేష్ పాల్గొన్నారు.

## వైకాపా మైనార్టీనూతన కమిటీల ఏర్పాటు

కుప్పం, ఫిబ్రవరి 15 ప్రభాతవార్త

వైకాపా మైనార్టీ నూతన కమిటీలను గురువారం ఎమ్మెల్సీ, జిల్లా వైకాపా అధ్యక్షుడు భరత్ నియమించారు. ఈమేరకు నియామకపత్రాలను కమిటీ సభ్యులకు అందజేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ కుప్పం నియోజకవర్గంలో ఈసారి వైకాపా జెండా ఎగరాలని అందుకు ముస్లిం మైనార్టీ నేతలు, కార్యకర్తలు కూడా తమవంతు కృషి చేయాలని కోరారు. మైనార్టీలకు దివంగత సిఎం వైఎస్ఆర్. సిఎం వైఎస్ జగన్మోహన్‌రెడ్డి అండగా నిలిచారన్నారు. వైకాపా ప్రభుత్వం అమలు చేసిన సంక్షేమ పథకాలు ప్రజల్లో విస్తృతంగా తీసుకెళ్లాలని సూచించారు. వైకాపా మైనార్టీ నేతలు పాల్గొన్నారు.

## మున్సిపల్ ఛైర్మన్‌చే నూతన కార్యాలయ పనుల పరిశీలన

కుప్పంరూరల్, ఫిబ్రవరి 15 ప్రభాతవార్త



కుప్పం పట్టణంలో సుమారు ఐదు కోట్ల వ్యయంతో నిర్మిస్తున్న నూతన మున్సిపల్ కార్యాలయ భవన నిర్మాణ పనులను మున్సిపల్ ఛైర్మన్ డా॥ సుధీర్ పరిశీలించారు. ఈసందర్భంగా పనులు వేగవంతంగా పూర్తి చేసి ప్రారంభోత్సవానికి సిద్ధం చేయాలని ఆదేశించారు. కార్యక్రమంలో కౌన్సిలర్లు సోమశేఖర్, మణి, మునిరాజు పాల్గొన్నారు.

## గుడివంక ఆలయ ఛైర్మన్‌గా నారాయణప్ప

కుప్పంరూరల్, ఫిబ్రవరి 15 ప్రభాతవార్త



గుడుపల్లె మండలం గుడివంక ఆలయ ఛైర్మన్‌గా నారాయణప్పను నియమిస్తున్నట్లు ఎమ్మెల్సీ, జిల్లా వైకా పా అధ్యక్షుడు భరత్ తెలిపారు. నూతన కమిటీ నియామకంకు సంబంధించిన ప్రతిపాదనలను దేవదాయశాఖ కమీషనరుకు ప్రతిపాదనలు పంపుతున్నట్లు తెలిపారు. వైస్ ఛైర్మన్‌గా అశ్వతప్ప, సభ్యులుగా చంద్రప్ప, ప్రమీల, బేటప్ప, కృష్ణమ్మ, వల్లెమ్మలను నియమిస్తున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో గుడుపల్లె జడ్పీటిసి కృష్ణమూర్తి పాల్గొన్నారు.

## డిఎస్పీ శ్రీనాథ్‌చే పోలీస్‌స్టేషన్ ఆకస్మిక తనిఖీ

రామకుప్పం, ఫిబ్రవరి 15 ప్రభాతవార్త

రామకుప్పం పోలీస్‌స్టేషన్‌లో గురువారం కుప్పం డిఎస్పీ శ్రీనాథ్ ఆకస్మిక తనిఖీ చేపట్టారు. ఈసందర్భంగా వివిధ కేసులకు సంబంధించి రికార్డులను పరిశీలించారు. మండలంలో అక్రమ రవాణాలు అరికట్టేందుకు చర్యలు చేపట్టాలన్నారు. త్వరలో ఎన్నికలు రానున్న నేపథ్యంలో శాంతిభద్రతల విషయంగా అప్రమత్తంగా ఉండాలని ఆదేశించారు. కార్యక్రమంలో రూరల్ సిఐ ఈశ్వర్‌రెడ్డి, ఎస్సై శివకుమార్ పాల్గొన్నారు.

# చిత్తూరు డివిజన్

చిత్తూరు, గంగాధరనెల్లూరు, పూతలపట్టు, పలమనేరు, కుప్పం

## సచివాలయ ఉద్యోగిపై దాడి



ఎస్ఆర్‌పురం, ఫిబ్రవరి 15 ప్రభాతవార్త:

మండల కేంద్రం ఎస్ఆర్ పురం సచివాలయ ఉద్యోగిపై దాడి జరిగింది. ఆలస్యంగా వెలుగు చూసిన ఈ సంఘటనకు సంబంధించిన వివరాలిలా వున్నాయి. ఎస్ఆర్ పురం గ్రామ సచివాలయంలో ఇంజనీరింగ్ అసిస్టెంట్‌గా శశికుమార్ విధులు నిర్వహిస్తున్నాడు. ఈ క్రమంలో మంగళవారం సాయంత్రం ఇంజనీరింగ్ అసిస్టెంట్ శశికుమార్ సచివాలయంలో విధులు నిర్వర్తిస్తుండగా పాతపాళెం గ్రామంకు చెందిన చిన్నబ్బ వచ్చి జగనన్న హౌసింగ్ కాలనీ బిల్లులు రావాల్సి వుందని పరిశీలించి చెప్పాలని కోరారు. చిన్నబ్బకు ఇప్పటికి జగనన్న హౌసింగ్‌కు సంబంధించి మూడు పర్యాయాలు బిల్లులు రావడం జరిగిందని, మిగిలిన బిల్లు త్వరలో మంజూరు అవుతుందని ఇంజనీరింగ్ అసిస్టెంట్ చెప్పాడు. అయితే చిన్నబ్బ ఎంత చెప్పినా వినకుండా అతని సమీప బంధువైన సిఆర్‌పి పిచ్చయ్య, మునిరత్నంలు కలిసి ఇంజనీరింగ్ అసిస్టెంట్‌పై దాడి చేశారు. ఈ మేరకు ఇంజనీరింగ్ అసిస్టెంట్ ఎస్ఆర్ పురం పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేయగా పోలీసులు స్థానిక రాజకీయ ఒత్తిడులు ఎదుర్కొని కేసు నమోదు చేయలేదు. ఇంజనీరింగ్ అసిస్టెంట్ తనపై జరిగిన దాడి విషయంను జిల్లా ఉన్నత అధికారుల దృష్టికి తీసుకెళ్ళడంతో అధికారుల ఆదేశాల మేరకు పోలీసులు కేసు నమోదు చేశారు.

## గ్లోబల్‌లాజిక్‌కు విజయం విద్యార్థులు 32మంది ఎంపిక



చిత్తూరురూరల్, ఫిబ్రవరి 15 ప్రభాతవార్త:

చిత్తూరు పట్టణం, మిట్టూరులోని విజయం సైన్స్ అండ్ ఆర్ట్స్ డిగ్రీ కళాశాల విద్యార్థులు ప్రముఖ బహుళజాతి సంస్థ గ్లోబల్ లాజిక్ నిర్వహించిన ప్రాంగణ ఎంపికల్లో తమకళా శాలకు చెందిన32మంది ఎంపికైనట్లు విజయం విద్యాసంస్థల అధినేతడా.ఎం. తేజోమూర్తి తెలి పారు. ఈ ఎంపిక ప్రక్రియ ఆన్‌లైన్ అసెస్‌మెంట్, గ్రూపు డిస్కషన్, హెచ్ఆర్ రౌండ్, ఆపరేషన్స్ రౌండ్ల ద్వారా నిర్వహించారనీ, ఎంపికైన విద్యార్థులకు రూ. 2.2లక్షల వార్షికవేతనం కంపెనీ అందిస్తుదన్నారు.

## ఎగువ తడకరలో టీడీపీ అభ్యర్థి ఇంటింటి ప్రచారం



తవణంపల్లె, ఫిబ్రవరి 15 ప్రభాతవార్త:

రానున్న ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీకి మద్దతు నిచ్చి గెలిపించాలని కోరుతూ పూతలపట్టు అసెంబ్లీ నియోజకవర్గ టీడీపీ అభ్యర్థి డాక్టర్ కె.మురళీ మోహన్ అభ్యర్థించారు. గురువారం మండలంలోని ఎగువ తడకర గ్రామపంచాయతీ పరిధిలోని ఎగువ తడకర, బాపినాయుడుపల్లె, వెంకటాపురం గ్రామాలలో మండల టీడీపీ నాయకులతో కలసి ఇంటింటికి తిరిగి కరపత్రాలను పంపిణీ చేశారు. మండల పార్టీ అధ్యక్షులు దిలీప్‌నాయుడు, ప్రధాన కార్యదర్శి మధుకుమార్ యాదవ్, మాజీ జడ్పీటీసీలు కోదండయ్య, వెంకటేశ్వర చౌదరి, క్లస్టర్ ఇన్‌చార్జి సునీల్‌కుమార్ చౌదరి, నాయకులు చిట్టెమ్మ, షబ్బీర్‌బాషా, గాంధీ, శరవణకుమార్, జయపాల్‌తులసియాదవ్‌లతోపాటుపలువురు నాయకులు పాల్గొన్నారు.

## మామిడి పంటకు సస్యరక్షణ చర్యలు చేపట్టాలి

తవణంపల్లె, ఫిబ్రవరి 15 ప్రభాతవార్త:

మామిడి పంటకు ప్రస్తుత సమయంలో సకాలంలో సస్యరక్షణ చర్యలు చేపట్టడం ద్వారా అధిక దిగుబడి సాధించవచ్చునని బంగారుపాళ్యం ఉద్యానవనశాఖాధికారి డి.సాగరిక తెలిపారు. ఈమేరకు మామిడి పూత పూర్తిగా రాని తోటల్లో తేలికపాటి తడులు ఇస్తే పూత వచ్చే అవకాశాలు వుంటాయని తెలిపారు. అలాగే పూత వచ్చిన తోటల్లో నీరు పెట్టవలసిన అవసరం లేదని, సకాలంలో శాస్త్రవేత్తలు సిఫార్సు చేసిన మూడు దఫాలుగా తోటలకు మందులను పిచికారి తేనెమంచు పురుగు, గొంగళిపురుగు, ఆకు మచ్చ తెగులును నివారించుకోవాలని సూచించారు. ఈమేరకు మొదటి దఫాగా పూమొగ్గ దశలో 500 లీటర్ల నీటికి ఒక లీటరు మోనోక్రోటోపాస్, 500 గ్రాముల కార్బండజోమ్, 250 మి.లీ సాండోవిట్‌ను, రెండవ దఫా 500 వందల లీటర్ల నీటికి 750 మి.లీ బుప్రోజిన్, 500 గ్రాముల తయోఫినెట్ మిథైల్, 100 మి.లీ ప్లాపోపిక్స్, 250 మి.లీ సాండోవిట్, మూడవ దఫా గ్రైనెటోప్యూరాన్. ఒక గ్రాము సాప్, 100 గ్రాముల ప్లానోపిక్స్‌ను 500 లీటర్లు నీటితో పిచికారి చేయాలని సాగరిక తెలిపారు.

# గూడూరు డివిజన్

గూడూరు, సూళ్లూరుపేట, వెంకటగిరి నియోజకవర్గాలు

## భోజనం సమయంలో ఉద్యోగుల నిరసన

కోట, ఫిబ్రవరి 15 ప్రభాతవార్త

జేఏసీ పిలుపు మేరకు కోట మండలపరిషత్, రెవెన్యూ కార్యాలయం, ఉపా ధ్యాయ సంఘాలు గురువారం భోజన విరామ సమయంలో ప్రభుత్వ వైఖరి పట్ల నిరసన వ్యక్తం చేశారు. ప్రభుత్వం ఉద్యోగులకు పెండింగ్ బకాయిలు తక్షణమే ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈ నెల 27నఫలో విజయవాడ కార్యక్రమాన్ని విజ యవంతంచేయాలనిఐక్యకార్యాచరణసమితినాయకులు పిలుపునిచ్చారు.

## మాజీ ఎమ్మెల్యే పరామర్శ

కోట, ఫిబ్రవరి 15 ప్రభాతవార్త

మండల పరిధిలోని చెందోడులో తెలుగుదేశం నాయకులు పెయింట్ రమణయ్య మృతిచెందారు. ఆ మేరకు సమాచారం తెలుసుకున్న గూడూరు మాజీ ఎమ్మెల్యే, తెలుగుదేశం అభ్యర్థి పాశింసునీల్‌కుమార్ రమణయ్యపార్థివదేహానికిపూలమాలవేసినివాళిఅర్పించారు. ఆయనకుమారుడువెంకటేశ్వర్లునుపరామర్శించారు.

## తడ ఎస్ఐగా నరసింహారావు బాధ్యతల స్వీకరణ

శ్రీహరికోట (తడ), ఫిబ్రవరి 15 ప్రభాతవార్త

తడ పోలీసుస్టేషన్‌కు నూతన ఎస్ఐగా పి.నరసింహారావు నియమితులయ్యారు. ఆయన గురువారం బాధ్యతలుస్వీకరించారు. ఇక్కడఎస్ఐగా ఉన్న జె.పి. శ్రీనివాసరెడ్డి తిరుపతి ఎస్‌బికి బదిలీ అయ్యారు. ఇప్పటి దాకా వెంకట గిరిలో ఎస్ఐగా ఉన్న పి.నరసింహారావును తడకు నియమించారు.

## మెగా డిఎస్సీ నిర్వహించాలి : బిజెవైఎం

గూడూరు, ఫిబ్రవరి 15, ప్రభాతవార్త



నిరుద్యోగులను జగన్మోహన్‌రెడ్డి నిలువునా ముంచేశారని బిజెపి యువమోర్చా బీజేవైఎంగూడూరు నాయకులు ఆరోపించారు. గురువారం యువమోర్చా రాష్ట్ర అధికారప్ర తినిధి గిద్దలూరు మనోజ్ కుమార్‌విలేకరులతో మాట్లాడు తూ 2014లో మెగా డిఎస్సీ పేరుతో 25 వేల ఉద్యోగా లను భర్తీ చేస్తామని కల్లబొల్లి మాటలు చెప్పి అధికారంలోకి వచ్చిన జగన్ మోహన్ రెడ్డి, ఇప్పుడు 6000 పోస్టులతో కేవలం నిరుద్యోగుల్ని దగా చేసేం దుకు దగా డీఎస్సీ నిర్వహిస్తూ నిరుద్యోగులను మోసం చేస్తున్నారని ఆరోపించారు. ఈ కార్యక్రమంలో నగర పట్టణ అధ్యక్షులు శివశంకర్, కమల్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా తానంకి నానాజీ జన్మదిన వేడుకలు

చిల్లకూరు, ఫిబ్రవరి 15, ప్రభాతవార్త



ప్రముఖ పారిశ్రామికవేత్త, పెనుశిల లక్ష్మీనర సింహాస్వా మి దేవాలయం మాజీ ఛైర్మన్ తానంకి నానాజి జన్మ దినం సందర్భంగా జ్యోతి కాటా దగ్గర గురువారం జన్మదిన వేడుకలలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా 100 యూనిట్లురక్తాన్నిగంగాప్రసాద్, నానా జీల అభిమానులు యువతస్వచ్ఛందంగా ముందుకొచ్చిఇచ్చారు. తరువాతమైఫ్రెండ్స్ అసోసియేషన్‌వృద్ధాశ్రమంలో వృద్ధులకుఅన్నదానంనిర్వహించారు.

## పోస్టల్ బీమాను సద్వినియోగం చేసుకోండి

గూడూరు, ఫిబ్రవరి 15, ప్రభాతవార్త



తక్కువ ప్రీమియంతో ఎక్కువ బీమా సౌకర్యం సదుపాయాన్ని తపాలా శాఖ ద్వారా ప్రజలకు అందిస్తున్నామని, ప్రమాద బీమా పరిహారం 10 లక్షలు అందజేస్తూ తపాలా శాఖ సూపరింటెండెంట్ ఎస్ఎస్‌వికె కుమార్ తెలిపారు. తపాలా శాఖ ద్వారా ఆక్సిడెంట్ పాలసీ చేసుకొని ప్రమాదవశాత్తు మరణించిన వ్యక్తి కుటుంబానికి ప్రమాద బీమా పరిహారం 10 లక్షల చెక్కును గురువారం అందజేసారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వార్షిక ప్రీమియం 555తో పది లక్షల ప్రమాద బీమా అందిస్తున్నట్లు తెలిపారు. ఈ భీమా ద్వారా ప్రమాదం వలన మరణం లేదా అంగవైకల్యం సంభవిస్తే 10 లక్షలు, హాస్పిటల్ ఖర్చులు 1 లక్ష, ఒకసారి హెల్త్ చెకప్, టెలి కన్సల్టేషన్ వంటి సదుపాయాలు ఉన్నాయని తెలియజేసారు. ఈ కార్యక్రమంలో తపాలా శాఖ సిబ్బంది, ఏఎస్‌పి మణిగండన్, శరత్ కుమార్,

## సార్వత్రిక సంబరం జయప్రదం చేయాలని బైక్ ర్యాలీ



వెంకటగిరి టౌన్, ఫిబ్రవరి 15, ప్రభాతవార్త

16న జరిగే సార్వత్రిక సంబరం జయప్రదం చేయాలని సిఐటియు, రైతు కూలీ సంఘం ఆధ్వర్యంలో బైక్ ర్యాలీ నిర్వహించారు. సిఐటియు ఆఫీస్ దగ్గర నుండి ర్యాలీ బయలుదేరి పట్టణంలో ప్రదర్శన చేపట్టారు. ఈ కార్యక్రమంలో రైతు కూలి సంఘం నాయకులు వివి రమణయ్య, సిఐటియు తిరుపతి జిల్లా కమిటీ సభ్యులు వడ్డిపల్లి చెంగయ్య, ప్రజానాట్య మండలి జిల్లా కార్యవర్గ సభ్యులు గోపాల్, సిఐటియు నాయకులు ప్రసాద్, కృష్ణయ్య, రమణయ్య పాల్గొన్నారు.

## బోగస్ ఓట్లపై ఫిర్యాదు

బాలాయపల్లి, ఫిబ్రవరి 15, ప్రభాతవార్త

మండలంలోని బోగస్ ఓట్లను తొలగించాలని మాజీ జడ్పిటిసి క్లస్టర్ ఇంచార్జ్ రామచంద్ర నాయుడు తెలుగుదేశం ఆధ్వర్యంలో ఎన్నికల అధికారికి ఫిర్యాదు చేసారు. మండలంలోని 42బూత్‌లలో దొంగఓట్లు, చనిపోయిన, మైగ్రేషన్ ఓట్లు తొలగించాలని కోరారు. ఈ కార్యక్రమంలోఐటిడిపి రాష్ట్ర కార్యనిర్వాహణ కార్య దర్శి ఘట్టమనేని వెంకటరమణ, యూనిట్‌ఇంచార్జి పెంచల్ రెడ్డి, పార్టీ నాయ కులు, మరగుంట బూత్ ఇంచార్జి కొండయ్య తదితరులు పాల్గొన్నారు.

## వైసిపి పార్టీని యువత చిత్తుగా ఓడించాలి

**- ప్రసాద్ నాయుడు**

వెంకటగిరి టౌన్, ఫిబ్రవరి 15, ప్రభాతవార్త

త్వరలో జరిగే ఎన్నికలలో వైసిపిని యువత చిత్తుగా ఓడించాలని రాష్ట్ర తెలుగు యువత కార్యదర్శి కెవికె ప్రసాద్ నాయుడు పిలుపునిచ్చారు. వెంకటగిరి పట్టణం, వైష్ణవి డిగ్రీ కళాశాలలో తెలుగుయువత కార్యదర్శి కెవికె ప్రసాద్ ఆధ్వ ర్యంలో మై ఫస్ట్ ఓట్ సిబిఎన్ అనే కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 18 సంవత్సరాలు నిండిన అందరూ ఓటరుగా చేరి ఓటు హక్కు వినియోగించుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో టిఎన్ఎస్ఎఫ్ తిరుపతి పార్లమెంట్ కార్యనిర్వాహక కార్యదర్శులు చావా హేమంత్, సుకుమార్, నియోజకవర్గ అధ్యక్షులు శివతేజ, పట్టణ అధ్యక్షులు నాని, యువనాయకులు పద్మనాభం బాలాజీ తదితరులు పాల్గొన్నారు.

## రానున్న ఎన్నికల్లో వైసిపికి భారీ మెజారిటీ రావాలి

**ఆత్మీయ సమావేశంలో ఎమ్మెల్సీ మేరిగ మురళీ**



గూడూరు, ఫిబ్రవరి 15, ప్రభాతవార్త

రానున్న ఎన్నికల్లో పంచాయితీల నుంచి వైసిపికి భారీ మెజారిటీ రావాలని ఎమ్మెల్సీ మేరిగ మురళీ పేర్కొన్నారు. గురువారం గూడూరు మండలంలోని చెన్నూరు, తిప్పవరప్పాడు, కందలి, నెరురు, కొమ్మనేటూరు, కందుకూరు గ్రామాలలో వైఎస్ఆర్‌సిపి నాయకులతో ఆత్మీయ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన వైసిపి నాయకులు, కార్యకర్తలకు పలు సూచనలు చేసారు. ఈ కార్యక్రమంలో మల్లు విజయ్ కుమార్ రెడ్డి, చేవూరు విజయ మోహన్ రెడ్డి, ఎంపిపి గురవయ్య, హరినాథ్ రెడ్డి, బాబు రెడ్డి, కొండూరు సునీల్ రెడ్డి, తదితర నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## వృద్ధురాలు ఆత్మహత్య

వాకాడు, ఫిబ్రవరి 15, ప్రభాతవార్త

ఒడపాలెంలోని సవకతోపులో ఓ వృద్ధురాలుఆత్మహత్య చేసుకున్న ఘటన గురు వారం వెలుగుచూసింది. వాకాడు పోలీసులు కథనం మేరకు వాకాడు మండలం ఒడపాలెం సవక తోటలో స్థానికులు వృద్ధురాలు ఉరివేసుకుని చనిపోయిందని గుర్తించి పోలీసులకు సమాచారం అందించడంతో వాకాడు పోలీసులు ఘటన స్థలానికి చేరుకున్నారు. మృతురాలు చిట్టమూరు మండలానికి చెందిన గోను చెంగమ్మ(65) గుర్తించారు.

## అక్రమ మద్యం పట్టివేత

గూడూరు, ఫిబ్రవరి 15, ప్రభాతవార్త



ఎవరైనా అక్రమంగా మద్యం తరలిస్తే కఠిన చర్యలు చేపడతామని జీఆర్‌పిఎస్ఎస్ఐ కొండవ నాయుడు పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సాధారణ తనిఖీల్లో భాగంగా గురువారం గూడూరు రైల్వే స్టేషన్ ఒకటవ ప్లాట్ ఫామ్ మీద నెల్లూరుకు చెందిన కృష్ణ అనే వ్యక్తి దగ్గర 39 మద్యం బాటిల్‌లను స్వాధీనం చేసుకున్నమన్నారు. బెంగళూరు నుండి తక్కువ ధరకు తీసుకువచ్చి విక్రయిస్తూన్నామని విచారణలో తేలింది అన్నారు. అనంతరం కేసు నమోదు చేశామన్నారు. ఈ కార్యక్రమంలో జీఆర్‌పిఎస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## వాలంటీర్లు సేవలు అభినందనీయం : ఎంపిడిఓ

నాయుడుపేట టౌన్, ఫిబ్రవరి 15 ప్రభాతవార్త :

గ్రామాల్లో నివాసం వుండే ప్రజల సమస్యలు తెలుసుకొని వాటిని పరిష్కరించేందుకు వాలంటీర్లు చేపట్టే సేవలు అభినందనీయమని నాయుడుపేట ఎంపిడిఓ ప్రేమ్‌రాజ్‌కుమార్ అన్నారు. అనంతరం ఆయన మాట్లడుతూ రాష్ట్రప్రభుత్వం గ్రామ, వార్డు వాలంటీర్లుకు వారు ప్రజలకు చేసిన సేవలకు గుర్తింపుగా పురస్కారాలను అందజేస్తుందన్నారు. అందులో భాగంగా 16న నాయుడుపేట కే కే కళ్యాణ మండపంలో ఎంపిపి కురుగొండ ధనలక్ష్మి అధ్యక్షతన ఎమ్మెల్యే చేతుల మీదుగా గ్రామ, వార్డు వాలంటీర్లుకు పురస్కారాలు అందజేస్తారన్నారు. ఈకార్యక్రమానికి ప్రజాప్రతినిధులు అందరు తప్పనిసరిగా హాజరుకావా లన్నారు.

## పంచాయితీ స్థలంలో దుకాణాలు ఏర్పాటుకు వేలం పాట

చిల్లకూరు, ఫిబ్రవరి 15, ప్రభాతవార్త

మండల పరిధిలోని తూర్పు కనుపూరు గ్రామంలో సర్వే నంబర్ 193, 192 లో ఉన్న ప్రభుత్వ స్థలాలకి సంబంధించి గురువారం పంచాయితీ అధికారులు ఏప్రిల్ 2 నుండి 4 వరకు జరుగు ముత్యాలమ్మ అమ్మవారి జాతరకి సంబంధించి పంచాయితీ పరిధిలో ఉన్నటువంటి స్థలంలో వేలం పాటలు నిర్వహించగా జాతర జరుగు నాలుగు రోజులకు 5 లక్షల 80 వేలుకి నల్లం కృష్ణ పాట పాడారు. అనంతరం పాటలో పాడిన నగదు మొత్తం పంచాయితీ అకౌంట్‌లో జమ చేసారు. ఈ కార్యక్రమంలో ఈఓపిఆర్‌డి దాసరి రాజమాణిక్యం, పంచాయితీ కార్యదర్శులు ఆలీ భాష, దిలీప్, సచివాలయ సిబ్బంది, గ్రామస్తులు పాల్గొన్నారు.

## ఓటమి భయంతోనే టీడీపీ ప్రలోభాలకు ప్రయత్నాలు

తవణంపల్లె, ఫిబ్రవరి 15 ప్రభాతవార్త:



రానున్న ఎన్నికల్లో ఓటమి భయంతోనే పూతలపట్టు నియోజకవర్గ టీడీపీ నాయకులు ప్రజలను ప్రలోభపెట్టడానికి తాయిలాలు ఇస్తున్నారని నియోజకవర్గ వైకాపా అభ్యర్థి డాక్టర్ సునీల్‌కుమార్ విమర్శించారు. గురువారం మండల కేంద్రం తవణంపల్లెలో ఆయన మండల వైకాపా నాయకులతో కలసి విలేకరులతో మాట్లాడుతూ గత ఐదేళ్ళ వైకాపా పాలనలో సీఎం జగన్మోహన్‌రెడ్డి చేసిన అభివృద్ధి, సంక్షేమపథకాల గురించి ప్రజలకు వివరిస్తూ రానున్న ఎన్నికల్లో తమకు మద్దతు ఇవ్వాలని ధైర్యంగా అడుగుతున్నామన్నారు. అయితే 14 ఏళ్ళుగా సీఎంగా వున్న చంద్రబాబు ప్రజలకు ఏమి మేలు చేశారో చెప్పే ధైర్యం టీడీపీ నాయకులకు లేదని ఎద్దేవా చేశారు. ఈవిలేకరుల సమావేశంలో మండల వైకాపా కన్వీనర్ సిద్దంపల్లె హరిరెడ్డి, వైస్ ఎంపీపీ పట్నం ప్రతాప్‌రెడ్డి, నాయకులు గాంధీబాబు, సరకల్లు హరిరెడ్డి, తడకర మధుకుమార్, బాబురెడ్డి, పరమేశ్వర్‌రెడ్డి, రమణారెడ్డి, రంజిత్‌రెడ్డి, రవిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## పల్లె ప్రాంతాల్లో పశువైద్యం గాలిలో దీపం

**- సరైన వైద్యం లేక లేగదూడ మృతి**

పాలసముద్రం, ఫిబ్రవరి 15 ప్రభాతవార్త:

ఓ వైపు రాష్ట్ర ప్రభుత్వం మండల కేంద్రాల్లో పశువైద్య కేంద్రాల్లో పశువులకు సరైన వైద్యం అందించడంతో పాటు పల్లెల్లో పశువులకు వైద్యం చేయడానికి సంచార వాహనాలను పశు వైద్య అధికారులు, సిబ్బందితో విస్తృతంగా నిర్వహిస్తోంది. అయితే పాలసముద్రం మండలంలో పశువైద్య అధికారుల నిర్లక్ష్యంతో ఒక లేగదూడ మృత్యువాత పడింది. పాలసముద్రం మండలం వనదుర్గాపురం పంచాయతీలో రైతు జయరాంశెట్టి ఆవు నెల రోజుల క్రితం ఒక లేగదూడకు జన్మనిచ్చింది. ఈ లేగదూడకు వెటర్నరీ వైద్యులు, సిబ్బంది సరైన వైద్యం అందించకపోవడంతో గురువారం మృతి చెందింది. వారం రోజుల క్రితం తన లేగదూడకు ఆరోగ్యం సరిగ్గా లేదని చెప్పడంతో గోపాలమిత్ర ఇంటికి వచ్చి వైద్యం చేసి వెళ్ళాడు. అయితే లేగ దూడ కుక్క కాటుకు గురి కావడంతో తమ వద్ద సరైన మందులు లేవని వున్న వాటితో సర్దుకోవాలని చెప్పడంతో రైతు అప్పుడే ఖంగు తిన్నాడు. అయితే లేగ దూడ వైద్యం కోసం ఇతర మార్గాలు లేకపోవడంతో రైతు గోపాలమిత్ర చెప్పిన విధంగా మందులు ఉపయోగించి దేవుడిపై భారం వేశాడు. రోజు రోజుకు ఆరోగ్యం క్షిణించిన లేగదూడ గురువారం తెల్లవారుజాము మృతి చెందింది. పశు వైద్య శాఖ అధికారులు సరైన వైద్యం చేయకపోవడంతోనే తన లేగదూడ మృతి చెందినదని రైతు భోరున విలపిస్తున్నాడు. క్షేత్ర స్థాయిలో పశువుల ఆరోగ్యం సంరక్షించడానికి సరైన చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఎంతైనా వుందనే విషయంను జిల్లా అధికారులు గుర్తిస్తే బాగుంటుంది.



## పంగులూరి సీతమ్మ ఆస్తులన్నీ

**ఆర్యవైశ్యధర్మసత్రంవే -సుప్రీంకోర్టు తీర్పుతో ఆర్యవైశ్యుల్లో హర్షం**

**తిరుపతి,ఫిబ్రవరి 15ప్రభాతవార్త:**

తిరుపతిలోని పంగూలురి సీతమ్మ ఇచ్చిన ఆస్తులన్నీ ఆర్యవైశ్యధర్మసత్రంకు సంబంధించినవేనని దేశఅత్యున్నత న్యాయస్థానం(సుప్రీంకోర్టు)తీర్పుతో ఆర్యవైశ్యుల్లో హర్షం వ్యక్తం చేశారు. పంగులూరి సీతమ్మకు సంబంధించి తిరుపతిలో ఎంఆర్‌పల్లి, పద్మావతి వర్సిటీ పరిసర ప్రాంతాల్లో చాలావరకు కోట్లు విలువచేసే ఆస్తులు ఉన్నాయి. ఈ ఆస్తులపై గతంలోనే పలువురు ,ఆర్యవైశ్యులు న్యాయస్థానాన్ని ఆశ్రయించారు. గత కొన్ని దశాబ్దాలుగా ఈ వ్యవహారం సుప్రీంకోర్టులో జరుగుతోంది. సీతమ్మ ఇచ్చిన ఆస్తులన్నీ తిరుపతిలోని ఆర్యవైశ్యధర్మసత్రంకు చెందుతాయని సుప్రీంకోర్టు గురువారం తీర్పునిచ్చిందని ఆర్యవైశ్యులు తెలిపారు. ఇంతటి చారిత్రాత్మక విజయాన్ని సాధించడానికి కేసు విషయంపై ఢిల్లీకి వెళ్ళిన పామిడి సత్యనారాయణశెట్టి, కందూరు మహేష్‌లకు ధర్మకర్తలుతెలిపారు. ఇంకా తిరుపతి మహానగర ఆర్యవైశ్య సంఘం తిరుపతి అధ్యక్షుడు పసుపర్తి గోపీనాథ్, కేసర్ల చంద్రశేఖర్, కన్యకాపర మేశ్వరి దేవస్థానంశిరీషమంజునాథ్, దిండుకుర్తి నరసింహులు, శ్రీధర్,రాణిలకు ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలిపారు.

## రాష్ట్ర భవిష్యత్తు యువతతోనే సాధ్యం

**తొట్టంబేడు, ఫిబ్రవరి 15 ప్రభాతవార్త**



రాష్ట్ర భవిష్యత్తు యువత చేతుల్లోనే ఉందని తిరుపతి పార్లమెంటు తెలుగుయువత అధ్యక్షుడు అక్షింతల కృష్ణయాదవ్, రాష్ట్ర తెలుగుయువత కార్యదర్శి కెవి.ప్రతాప్‌రెడ్డి తెలిపారు. గురువారం పార్టీ కార్యాలయంలో పార్టీ ఆదేశాల మేరకు నియోజకవర్గ టిడిపి ఇన్‌ఛార్జి బొజ్జలసుధీర్‌రెడ్డి సూచనల మేరకు స్థానిక తెలుగుదేశంపార్టీ కార్యాలయంలో పాత్రికేయుల సమావేశాన్ని ఏపి వారియర్స్ నియోజకవర్గ బృంద సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా కృష్ణయాదవ్ మాట్లాడుతూ రాష్ట్రంలో 18 సంవత్సరాలు నిండిన ప్రతి ఒక్క విద్యార్థి, యుత అందరు ఓట్లు నమోదు చేసుకోవాలన్నారు. ఇప్పటిప వరకు కొత్తగా ఓటుహక్కు నమోదు చేసుకున్న ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు తెలిపారు. విద్యార్థులు, యువత మరియు రాష్ట్రంలో ఎవరైనా ఓటు నమోదు చేసుకోకుంటే ఈనెల 15వ తేదీ లోపు చేసుకోవాలన్నారు. అలాగే ప్రస్తుతం ఉన్న ప్రతి కొత్త ఓటరు మన రాష్ట్రంలో జరుగుతున్న విపత్కర పరిస్థితుల నుంచి బయటపడేందుకు చంద్రబాబునాయుడుకు ఓటు వేయాలని పిలుపునిచ్చారు. రానున్న సార్వత్రిక ఎన్నికల్లో ప్రతి ఒక్కరు సైకిల్ గుర్తుకు ఓటు వేసి నియోజకవర్గ టిడిపి ఇన్‌ఛార్జి బొజ్జలవెంకటసుధీర్‌రెడ్డిని, రాష్ట్రంలో చంద్రబాబునాయుడును గెలిపించాలన్నారు. కార్యక్రమంలో నియోజకవర్గ మహిళా అధ్యక్షురాలు గాలికృష్ణవేణి, టిఎన్ఎస్ఎఫ్ అధ్యక్షుడు కోబాక లక్ష్మణ్, ఎన్‌విఎస్ఎఫ్ నియోజకవర్గ ప్రధాన కార్యదర్శి పాలవాయి హేమంత్, తెలుగుయువత నాగరాజు, తొట్టంబేడు మండలం యువత అధ్యక్షుడు పవన్‌నాయుడు, మరియు యువత పెద్దఎత్తున పాల్గొన్నారు.

## మాజీ మంత్రిని కలసిన తెదేపా నాయకులు

**.తొట్టంబేడు, ఫిబ్రవరి 15 ప్రభాతవార్త**



పూతలపట్టు మండలం తేటమిట్ట గ్రామంలో నూతనంగా గల్లా కుటుంబం స్వగ్రామంలో నిర్మించిన కోదండరామస్వామి ఆలయాన్ని నిర్మించి కళ్యాణోత్సవంలో ప్రముఖ పారిశ్రామిక వేత్త గల్లా రామచంద్రనాయుడు, మాజీ మంత్రి గల్లా అరుణకుమారి, ప్రస్తుత గుంటూరు ఎంపి గల్లా జయదేవ్‌ను మాజీ ఎంఎల్ఏ ఎస్సీవీనాయుడు, తొట్టంబేడు మండల పార్టీ అధ్యక్షుడు గాలిమురళీనాయుడు, తిరుపతి పార్లమెంటు రైతు ఉపాధ్యక్షుడు ప్రకాష్‌నాయుడు, మాజీ కౌన్సిలర్ ప్రసాద్‌నాయుడు, మాజీ మండల పార్టీ అధ్యక్షుడు గోగినేని భాస్కర్‌నాయుడు, మాజీ బోర్డు సభ్యుడు లోకనాథంనాయుడు, నారాయణయాదవ్, సత్రవాడ ప్రవీణ్, మాజీ సర్పంచ్ హరినాయుడు, మాజీ ఎంపిటిసి సుబ్రమణ్యంకళ్యాణోత్స వంలో పాల్గొన్నారు.

## ఉత్తమ వాలంటీర్లకు సత్కారం

**శ్రీకాళహస్తి, ఫిబ్రవరి 15 ప్రభాతవార్త**



శ్రీకాళహస్తి పురపాలక సంఘం నుంచి బాలాజీనగర్ సచివాలయంలో వార్డు వాలంటీరుగా పనిచేస్తున్న జివి.తులసికి సేవా వజ్ర అవార్డును, సినిమా వీధి 3 సచివాలయంలో వార్డు వాలంటీరుగా పనిచేస్తున్న షేక్ షారూఖ్ ఖాన్‌లకు ఉత్తమ బెస్ట్ యానిమల్ అవార్డులను తిరుపతిలోని జిల్లా కలెక్టర్ కార్యాలయంలో జిల్లా స్థాయి వార్డు వాలంటీర్లు అభినందన సభ కార్యక్రమంలో అందుకున్నట్లు కమిషనర్ రమేష్‌బాబు తెలిపారు. ఈసందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ ఇదేవిధంగా ప్రతి వార్డు వాలంటీరు తమ విధులను సక్రమంగా నిర్వహిస్తూ ప్రజలకు సేవ చేసి ఇంకా ఎన్నెన్నో అవార్డులను తీసుకోవాలని తెలిపారు. తిరుపతి జిల్లా పురపాలక సంఘం నుంచి ఇద్దరు వార్డు వాలంటీర్లు ఉత్తమ వాలంటీర్లుగా ఎంపిక చేసి కలెక్టర్ చేతులమీదుగా సత్కారం పొందినందుకు వార్డు వాలంటీర్లుకు మరియు సహాయ సహకారాలు అందించిన సచివాలయ కార్యదర్శులకు ప్రత్యేక అభినందనలు తెలిపారు.

## ముస్లిం కుటుంబానికి సిపాయి భరోసా

**శ్రీకాళహస్తి,ఫిబ్రవరి 15 ప్రభాతవార్త**



ఎంఎల్సి,రష్ అధినేత నిరుపేదలను ఆదుకొనుటకు 'సిపాయి భరోసా' అనే కార్యక్రమాలను రూపొందించారు. నియోజకవర్గంలోని పలు ప్రాంతాల్లో వన్నెకుల క్షత్రియులకు సిపాయి భరోసా కింద సహాయాన్ని అందిస్తున్నారు. గురువారం పట్టణంలోని ముస్లిం పాళెంలో ఓ వ్యక్తి మృతి చెందగా తెలుసుకున్న డాక్టర్ సిపాయి సుబ్రమణ్యం ఆ కుటుంబాన్ని పరామర్శించారు. పూసల వీధిలోని మబ్బులు(33) మృతి చెందగా ఆ కుటుంబం యజమానిని పోగొట్టుకొని అనాధ అయినట్లు తెలుసుకొని అక్కడకు చేరుకొని 'సిపాయి భరోసా' కింద 40 నిత్యావసర సరకులను అందించారు. ఈ కార్యక్రమాల్లో డాక్టర్ సిపాయి సుబ్రమణ్యంతో పాటు పివిఆర్ నిర్వాహకులు దస్కూల్ కరస్పాండెంట్ జనార్ధన్‌రావు పవార్, పఠాన్‌ఫరీద్‌ఖాన్, రత్నంరెడ్డి, బాలాజీప్రసాద్‌రెడ్డి, బాలాజీ, రత్నయ్య, కంఠాఉదయ్‌కుమార్ పాల్గొన్నారు.

## మన్నవరం ఫ్యాక్టరీ తెరవాలంటే తెలుగుదేశం గెలవాలి!

**శ్రీకాళహస్తిరూరల్, ఫిబ్రవరి 15 ప్రభాతవార్త**



శ్రీకాళహస్తి మండలంలోని నిరుద్యోగులకు ఉపాధి అవకాశాలు రావాలంటే పరిశ్రమలు ఎంతో అవసరమని అందుకు తెలుగుదేశం ప్రభుత్వం అధికారంలోకి రావాలని తెలుగుదేశం పార్టీకి చెందిన బొజ్జల రిషితారెడ్డి పిలుపు నిచ్చారు. నాడు గోపాలకృష్ణారెడ్డి 2009లో శ్రీకాళహస్తి మండలంలోని మన్నవరం వద్ద భెల్ ఫ్యాక్టరీని సాధించారన్నారు. తరువాత కొంత కాలం కాంగ్రెస్ ప్రభుత్వం నిర్లక్ష్యం చేయగా ఐదేళ్ళ ముందు ఈ ఫ్యాక్టరీ కోసం స్థానిక నాయకుడు పాదయాత్ర చేసారన్నారు. తాము అధికారంలోకి వస్తే ... అంటూ పలికారని అధికారంలోకి వచ్చి ఐదేళ్ళు దాటినా ఇప్పటి వరకు దీనిని గురించి పట్టించుకోలేదన్నారు. ఏడాది క్రితం హంగామాగా సిఎం అపాచి ఫ్యాక్టరీకి శంకు స్థాపన చేసారన్నారు. కానీ ఇప్పటి వరకు అతీగతి లేదన్నారు. ఉన్న ఫ్యాక్టరీలను వేధించటం తప్ప కొత్త పరిశ్రమలు రాలేదన్నారు. కాబట్టి మన్నవరం వద్ద భెల్ ఫ్యాక్టరీ తెరవాలంటే శంకుస్థాన జరిగిన పరిశ్రమలు అమలు జరగాలంటే తెలుగుదేశం అధికారంలోకి రావాలని అందుకు ప్రజలు తమ ఓటుతో సమాధానం చెప్పాలని పిలుపు నిచ్చారు. ఈ మేరకు ఆమె పాతగుంట, తిమ్మవరం, మంగళగుంట, అమ్మచెరువు గ్రామాల్లో పర్యటించి ప్రచారం నిర్వహించారు. ఆమెతో పాటు మండలాధ్యక్షుడు కామేష్‌యాదవ్, క్లస్టర్ ఇన్‌చార్జి రంగినేని చెంచయ్యనాయుడు, ఈశ్వరరెడ్డి, పాపిరెడ్డి, కృష్ణారెడ్డి, వెంకటరెడ్డి, గున్నయ్య, వెంకట కృష్ణయ్య.,కిశోర్, వెంకటేశ్వరయాదవ్, ర మేష్ నాయుడు తదితరులు పాల్గొన్నారు.

## ఎన్నికల నిర్వహణపై ఆర్డీవో సమీక్ష

**శ్రీకాళహస్తి, ఫిబ్రవరి 15 ప్రభాతవార్త**



సార్వత్రిక ఎన్నికలను సజావుగా నిర్వహించేందుకు అన్ని రాజకీయ పార్టీలు సహకరించాలని ఆర్డీవో రవిశంకర్‌రెడ్డి తెలిపారు. ఈసందర్భంగా గురువారం కార్యాలయంలో అన్ని రాజకీయ పార్టీనేతలతోసమావేశాన్ని నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ డబుల్ ఓట్లు, మృతిచెందిన వారి ఓట్లు ఉంటే తమ దృష్టికి తీసుకురావాలని కోరారు. పోలింగ్ బూత్ పరిధిలో సెక్టోరల్ అధికారి నియామకం జరుగుతుందని సమస్యాత్మక పోలింగ్‌బూత్‌లో వెబ్ కాస్టింగ్ ఏర్పాటు చేస్తామని ఆర్డీఓ తెలిపారు. రానున్న సార్వత్రిక ఎన్నికలు పారదర్శకంగా నిర్వహించేందుకు చర్యలు చేపట్టామని వివరించారు. ఓటరు జాబితాలో మార్పులు, చేర్పులపై అన్ని పార్టీల నాయకులతో చర్చించారు. పలువురు పార్టీ నేతలు ఓటర్ల జాబితాలో నెలకొన్న లోపాలను ఆర్డీవో దృష్టికి తెచ్చారు. ఓట్లు చేర్పులు, ఎన్నికల నామినేషన్ ప్రక్రియ చేపట్టే వరకు అవకాశం ఉంటుందని ఓటు తొలగింపు మాత్రం తగిన ఆధారాలు ఇస్తే మాత్రమే తొలగింపు చేయడం జరిగిందన్నారు. పోలింగ్ బూత్‌ల నిర్వహణ వాటికి సంబంధించిన సమస్యలు ఏమున్నా పరిష్కారం చేస్తామన్నారు. సమావేశంలో ఎన్నికల పర్యవేక్షణ అధికారి నల్లయ్య, బిజెపి నాయకులు గరికపాటిరమేష్‌బాబు, తెదేపా నాయకులు మిన్నల్‌రవి, సిపిఎం నాయకులు గంధం మణి, గురవయ్య తదితరులు పాల్గొన్నారు.

## టుటౌన్ సిఐగా రారాజు బాధ్యతల స్వీకరణ



**తొట్టంబేడు, ఫిబ్రవరి 15 ప్రభాతవార్త** టుటౌన్ సిఐగా అనంతపురం నుంచి వచ్చిన కె.రారాజు బాధ్యతలు స్వీకరించారు. ఇక్కడ సిఐగా సమర్ధవంతంగా పనిచేసిన మల్లికార్జున్‌ను రేణిగుంటకు బదిలీచేశారు. ఈసందర్భంగా ఆయన నూతనంగా బాధ్యతలు స్వీకరించిన సిఐ రారాజు మాట్లాడుతూ శివయ్య పుణ్యక్షేత్రంలో విధులు నిర్వహించడానికి అవకాశం రావడం తనకు ఎంతో సంతోషంగా ఉందన్నారు. అనంతరం ఆయన డిఎస్పీని మర్యాదపూర్వకంగా కలశారు.

## నిరంతరం ప్రజల సేవలోనే ఉంటాం

**ఏర్పేడు, ఫిబ్రవరి 15, ప్రభాతవార్త;**



అప్పుడే కాదు ఎప్పుడైనా మేము ప్రజా సేవలోనే తరిస్తామని శ్రీకాళహస్తి ఎమ్మెల్యే తనయ బియ్యపు పవిత్రరెడ్డి పేర్కొన్నారు. ఎన్నికల్లో ప్రచారంలో భాగంగా గురువారం పాతవీరాపురం గ్రామంలో ఇంటింటికి ఎన్నికల ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈసందర్భంగా పాతవీరాపురం పంచాయతీ పరిధిలోని ఎస్టీ కాలనీ, దళితవాడ గ్రామాల్లో ఆమె ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈసందర్భంగా ఆమె మాట్లాడుతూ అప్పటి తెదేపా ప్రభుత్వ సేవలకు వైసిపి ప్రభుత్వం చేస్తున్న సేవల మధ్య తేడాను గమనించి వైసిపికి ఓటు వేయాలని ఆమె ప్రజలను కోరారు. ఈకార్యక్రమంలో మండల ఇన్‌చార్జీ గున్నేరి కిషోర్‌కుమార్‌రెడ్డి, గాలి గుణశేఖర్‌నాయుడు, ఎంపీటీసి మునిరత్నంరెడ్డి, వైసిపి నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ఏర్పేడు పంచాయతీకి రూ.62,11,106 అధిక ఆదాయం

**ఏర్పేడు, ఫిబ్రవరి 15, ప్రభాతవార్త;**

మండల కేంద్రమైన ఏర్పేడులోని పంచాయతీ మార్కెట్ గదులకు గురువారం సర్పంచి శివయ్య వేలంపాట నిర్వహించారు. మొత్తం 31 గదులు ఉండగా 2,3,2,25,26,27,28 గదులకు మాత్రమే వేలంపాటదార్ల వేలం పాటలో దక్కించుకున్నారు. ఈసందర్భంగా రూ.6211,106 అధిక ఆదాయం వచ్చినట్లు ఈవోపిఆర్డీ రమణ గురువారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఈసందర్భంగా సర్పంచి నల్లపాలెం శివయ్య మాట్లాడుతూ మిగిలిని గదులకు మరో రెండు వారాల్లో వేలం పాట నిర్వహించనున్నట్లు ఆయన తెలిపారు. పంచాయతీ మెంబర్లు, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## మాధవమాల గంగమ్మ గుడి నిర్మాణానికి సిమెంట్ విరాళం

**ఏర్పేడు, ఫిబ్రవరి15, ప్రభాతవార్త;**



మండలంలోని మాధవమాల గ్రామంలో నూతనంగా నిర్మిస్తున్న గంగమ్మ తల్లి ఆలయ నిర్మాణ పనుకులకు సంబంధించిన పనులకు అవసరమైన సిమెంట్ మొత్తాన్ని పారిశ్రామిక వేత్త బొల్లినేని జగన్నాధనాయుడు అంధించనున్నట్లు గరువారం ఆయన ఆలయం నిర్మాణ పనులను పరిశీలించి ఆయన సిమెంట్ విరాళం ప్రకటించారు. గ్రామస్థులు ఆయన ఉదారతా భావాన్ని చూసి హర్షం వ్యక్తం చేశారు. ఈకార్యక్రమంలో గ్రామస్థులు పాల్గొన్నారు.

## కబడ్డీ క్రీడాకారులకు తెదేపా ఇన్‌ఛార్జ్ హెలెన్ అభినందన

**సత్యవేడు, ఫిబ్రవరి 15, ప్రభాతవార్త:**



రాష్ట్ర ప్రభుత్వం నిర్వహిస్తోన్న ఆడుదాం ఆంధ్రా కార్యక్రమంలో భాగంగా నాగలాపురం వెస్ట్ కాలనీకి చెందిన కబడ్డీ క్రీడాకారులు మండల స్థాయి నుండి జిల్లా స్థాయి క్రీడా పోటీల్లో పాల్గొన్నారు. ఇందులో ఉత్తమ ప్రతిభ క్రీడా నైపుణ్యం కనబరిచిన క్రీడాకారులుసుమన్ (30), సతీష్ (24) రాష్ట్ర స్థాయి కబడ్డీ పోటీలకుఎంపికయ్యారు. ఈనేపధ్యం లో గురువారం సత్యవేడు తెదేపా ఇన్‌ఛార్జ్ డాక్టర్ హెలెన్ వారిని కలుసుకుని ప్రత్యేక అభినందనలు తెలిపారు. గ్రామీణ క్రీడాకారులకు తమవంతు చేయూతను అందిస్తామని తెలిపారు. స్థానిక తెదేపా నాయకులు పాల్గొన్నారు.

## క్షత్రియుల ఐక్యతను చాటుదాం

**-క్షత్రియసంఘం అతిధిభవనం నిర్మాణానికి భూమిపూజ**

**తిరుపతి, ఫిబ్రవరి 15ప్రభాతవార్త:**



క్షత్రియుల ఐక్యతను చాటేలా పుణ్యక్షేత్రం తిరుపతిలో క్షత్రియసంఘం అతిధిభవనం అవసరం ఉందని క్షత్రియసంఘం రాష్ట్ర అధ్యక్షుడు డాక్టర్ బలరామ రాజు తెలిపారు. క్షత్రియ సంఘం ఐక్యతతో ఎంతటి కార్యాన్నయినా సాధించవచ్చని ఈ భవనం నిర్మాణం చేపట్టనుండటం తెలియజేస్తుందన్నారు. ఇక్కడ నిర్మితమవుతున్న అతిధిభవనం నిరుద్యోగులకు స్కిల్ సెంటర్‌గా, భక్తులకు వసతి కోసం ఏర్పాట్లు ఉంటాయన్నారు. దేశంలోని నలుమూలల నుండి తిరుమలకు విచ్చేసే క్షత్రియులకోసం అతిధిభవనం అవసరం ఉందని ఆయన తెలిపారు. ఇందుకోసం తిరుపతి-తిరుచానూరు జాతీయరహదారిపై తూకివాకం వద్ద అతిధిభవనం నిర్మాణం చేపట్టనున్నట్లు చెప్పారు. ఈ భవనం నిర్మాణానికి గురువారం ఉదయం డాక్టర్ బలరామరాజు ఆధ్వర్యంలో భూమిపూజ నిర్వహించారు. ముఖ్యఅతిధులుగా సంఘం నాయకులు మాజీ ఎంపి గోకరాజు గంగరాజు. దేవయానివర్సిటీ ఛాన్సలర్ శ్యామారాజు, అఖిల భారత క్షత్రియసంఘం ఫెడరేషన్ ఛైర్మన్ గిరిరాజు, టిటిడి బోర్డు సభ్యుడు గాదిరాజు వెంకటసుబ్బరాజు, సిద్ధార్థకళాశాల ఛైర్మన్ కోడూరు అశోక్‌రాజు, శివరామరాజు, వెంకటపతి రాజు, రఘువర్మ, రమేష్‌రాజు, రఘుపతి, మోహన్‌రాజు, సుకుమార్ తదితరులు పాల్గొన్నారు. తిరుపతిలో అన్ని కులాలకు వసతి కోసం అతిధిగృహాలు ఉన్నాయని, క్షత్రియుల కోసం నిర్మాణం చేసుకోవడం శుభపరిణామమన్నారు.

## స్వగ్రామంలో గుడిని పట్టించుకోరు! నియోజకవర్గాన్ని ఉద్ధరిస్తారా?

**ఎంఎల్ఏ మధుసూధనరెడ్డి**

**శ్రీకాళహస్తి, ఫిబ్రవరి 15 ప్రభాతవార్త**



సొంత గ్రామంలోని దేవుని గుడిని అభివృద్ధి చేయని వారు నియోజకవర్గాన్ని ఉద్ధరిస్తారట అని శాసనసభ్యుడు బియ్యపు మధుసూధనరెడ్డి వ్యంగ్యంగా వ్యాఖ్యానించారు. గురువారం ఆయన పలు దేవాలయాల కుంబాభిషేకంలో పాల్గొన్న ఆయన విలేకరులతో మాట్లాడుతూ ఊరందూరు గ్రామంలో పురాణ ప్రసిద్ధి చెందిన నీలకంఠేశ్వరస్వామి ఆలయం కుంబాభిషేకం జరిపించటం తన పూర్వ జన్మ సుకృతం అన్నారు. 30 సంవత్సరాలుగా మంత్రిగా పదవులు అనుభవించిన గోపాలకృష్ణారెడ్డి తన స్వగ్రామంలో దేవుని ఆలయాన్ని బాగు చేయలేక పోయారని శివయ్య ఆజ్ఞతో ఈ రోజు మహాకుంభాభిషేకం చేయటంతో తన జన్మధన్యమైందన్నారు. ఏ ఆలయంలో అయినా శక్తివంతంగా ఉండాలంటే 12 సంవత్సరాలకొక మారు కుంబాభిషేకం నిర్వహించాలన్నారు. దానిని మరిచి దేవుని రాజకీయాల్లో లాగుతున్నారని ధ్వజమెత్తారు. 30 సంవత్సరాలుగా దైవాన్ని పట్టించుకోని బొజ్జల కుటుంబం జనాలను ఉద్ధరిస్తారట. ఆలయాల మీద అపారమైన భక్తి ఉన్నట్లు మాట్లాడే సుధీర్‌రెడ్డికి ఇంటి పక్కన ఉన్న ఆలయం కనబడలేదా? అని ఎంఎల్ఏ ప్రశ్నించారు. ఆలయాల మీద దేవుళ్ళ మీద పచ్చి అబద్దాలు చెబితే పుట్టగతులుండవన్నారు. శ్రీకాళహస్తీశ్వరాలయ ఛైర్మెన్‌గా తారక శ్రీనివాసులు సమర్థవంతంగా పని చేసి పురాతన ఆలయాలకు మహర్థశ కల్పించారన్నారు. తాను దేవాలయాల అభివృద్ధికి సంబంధించి రాజకీయ పార్టీలను పక్కన పెట్టి దేవాలయాలు అభివృద్ధి చేస్తున్నామన్నారు. శివయ్య జన్మ నక్షత్రం అరుద్ర ఉన్న మండపం గోడమీద చెట్లున్నా తొలగించే పరిస్థితిలో బొజ్జల కుటుంబం లేదని ఎంఎల్ఏ ధ్వజమెత్తారు. ఆలయంలో నందీశ్వరుని విగ్రహం విరిగిపోతే పట్టించుకోలేదు. శాస్త్రోక్తంగా వేదపండితుల సూచనల మేరకు ఏర్పాటు చేసామన్నారు. ఊరందూరు గ్రామంలో ఎల్లమ్మ ఆలయాన్ని రూ.50లక్షలతో నిర్మించామని శాసనసభ్యుడు బియ్యపుమధుసూధనరెడ్డి వివరించారు. ఈ విలేకరుల సమావేశంలో ధర్మకర్తల మండలి చైర్మెన్ అంజూరు తారక శ్రీనివాసులు పాల్గొన్నారు.

## మన ఓటు వినియోగించుకుందాం

**-ఓటరుజాబితాలో పేరుకోసం ఫారం-6 దరఖాస్తు చేయండి -ముస్లిం జెఎసి ముర్తుజా**

**తిరుపతి, ఫిబ్రవరి 15ప్రభాతవార్త:**



ఓటు వేయడం మన ధర్మమని, ఓటుహక్కును సద్వినియోగం చేసుకోవాల్సిన అవసరం ఉందని ముస్లిం జెఎసి నేత కెఎస్ ముర్తుజా తెలిపారు. తిరుపతిలో నివాసముంటున్న ముస్లిం కుటుంబాల్లో చాలావరకు ఓటు ఉందో లేదో చూసుకోలేదని, ప్రతి ఒక్కరూ తమ ఓటును నమోదు చేసుకోవాలని కోరారు. ఇంకా కొంతమంది ముస్లింలు ఓటు నమోదు చేసుకోలేదని , కొందరు వారి ఓటు ఉందో లేదో తెలుసుకోలేకపోతున్నారని అన్నారు. ఓటరు జాబితాలో తమ పేర్లు ఉన్నాయనేది తెలుసుకుని లేకుంటే ఫారం-6ను మీ సేవలో దరఖాస్తుచేసుకోవాలని, నగరపాలకసంస్థ కార్యాలయంలో ఓటరుగా నమోదు చేసుకోవాలని ముర్తుజా విజ్ఞప్తి చేశారు. గురువారం ఓటు నమోదు ముస్లింలకు సూచనల్లో ముస్లిం జెఎసి నాయకులు అబ్దుల్‌మజీద్ పటేల్, ఇస్మాయిల్, టిడిపి రఫీ, ఎస్‌జావిద్, హారుణ్‌భాష, జాఫర్‌పులి, అమీర్‌భాష, షాదిక్, షఫీ, రఫీ, షరీఫ్ పాల్గొన్నారు.

## ఆధునిక వ్యవసాయంతో అధిక దిగుబడులు

**వడమాలపేట, ఫిబ్రవరి 15 ప్రభాతవార్త:**

ఆధునిక సాగు పద్ధతులు, సస్యరక్షణ చర్యలపై అవగాహన ఉంటే అధిక దిగుబడులు సాధించవచ్చునని తిరుపతి ప్రాంతీయ వ్యవసాయ పరిశోధన స్థానం ప్రధాన శాస్త్రవేత్త డా. కృష్ణారెడ్డి తెలిపారు. ఆకాశవాణి తిరుపతి కేంద్రం వారి సౌజన్యంతో కిసాన్ దివస్ కార్యక్రమాన్ని గురువారం వడమాలపేట మండలంలో నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన వరి, వేరుశనగ, నువ్వులు పంటల్లో తీసుకోవాల్సిన సస్యరక్షణ చర్యలు కొత్తరకం విత్తనాలు వాటి ఎంపిక, నూనె గింజల పంటల్లో ఆచరించవలసిన ఆధునిక సాగు పద్ధతులు, ఎరువులు యాజమాన్యం గురించి రైతులకు వివరించారు. ఆకాశవాణి తిరుపతి కిసాన్ వాని కార్యక్రమం చీఫ్ కో-ఆర్డినేటర్ వేణుగోపాల్‌రెడ్డి హాజరై ప్రతి సంవత్సరం ఫిబ్రవరి 15న ఆకాశవాణి కిసాన్ దివస్ కార్యక్రమాన్ని జరుపుకోవడం జరుగుతుందన్నారు. రాస్ కృషి విజ్ఞాన కేంద్రం తిరుపతి హార్టికల్చర్ శాస్త్రవేత్త ఎస్.సుధాకర్ మామిడి పంటలో ప్రస్తుతం తీసుకోవాల్సిన సస్యరక్షణ చర్యలు, పురుగు మందుల వాడకంలో జాగ్రత్తలు గురించి రైతులకు వివరించారు. ఏరువాక కేంద్రం చిత్తూరు కో-ఆర్డినేటర్ డా. రెడ్డిరాము పప్పు, దినుసుల పంటల సాగులో తీసుకోవాల్సిన యాజమాన్య, సస్యరక్షణ పద్ధతులను గురించి వివరించారు. వ్యవసాయ అధికారి విజయకుమార్ మాట్లాడుతూ ప్రస్తుతం వ్యవసాయ శాఖ ద్వారా అందుబాటులో ఉన్న ఎరువులు పురుగు మందులు సరఫరా గురించి తెలియజేశారు. అలాగే ఈ క్రాప్, పీఎం కిసాన్ పథకం, ఈకేవైసీ గురించి అవగాహన కల్పించారు. కార్యక్రమంలో రైతులు పాల్గొన్నారు.

# తిరుపతి డివిజన్

## అమ్మవారి ఆలయ అభివృద్ధి పనులకు చెవిరెడ్డి శంకుస్థాపన

**చంద్రగిరి, ఫిబ్రవరి 15 ప్రభాతవార్త:**



చంద్రగిరి గ్రామదేవత శ్రీ మూలస్థాన ఎల్లమ్మ వారి ఆలయంలో శుక్రవారం ఎంఎల్ఏ చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి తనయుడు వైసిపి యువజన నాయకుడు చెవిరెడ్డి హర్షిత్ రెడ్డి శంకుస్థాపన చేశారు. అమ్మవారి ఆలయ ప్రాంగణంలో రూ.1.20 కోట్లతో ఆరువేటి మండపం, ఆలయ తోట ప్రహరీ గోడ నిర్మాణం, అలంకార మండపం నిర్మాణాలకు ఉదయం 9 గంటలకు భూమి పూజ చేశారు. ఈ సందర్భంగా ఆలయ అర్చకులు సూరి స్వామి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలయ ఛైర్మన్ యారాశి చంద్రశేఖర్ రెడ్డి, ఎంపిపి మావిళిరెడ్డిగారి హేమేంద్రకుమార్ రెడ్డి, ఈఓ పుట్టా రామకృష్ణారెడ్డి, ఎంపిటిసి బుల్లెట్ చంద్రమౌళి రెడ్డి, పార్లపల్లి చంద్రశేఖర్ రెడ్డి, ముద్దికుప్పం రామమూర్తి, మాజీ సర్పంచ్ కొత్తపాటి మునిరామిరెడ్డి, ఆలయ పాలక మండలి సభ్యులు, నాయకులు పాల్గొన్నారు.

## అంజేరమ్మ అమ్మవారిని దర్శించుకున్న ఎమ్మెల్యే ఆదిమూలం

**నారాయణవనం, ఫిబ్రవరి 15 ప్రభాతవార్త :**



వడమాలపేట మండలం స్వయంభుగా వెలసిన అంజేరమ్మ అమ్మవారిని గురువారం సత్యవేడు ఎమ్మెల్యే కోనేటి ఆదిమూలం, అతని తనయుడు జడ్పీ ఫైనాన్స్ కమిటీ మెంబర్ కోనేటి సుమన్‌కుమార్‌లు దర్శించుకున్నారు. ఈ సందర్భంగా ఆలయ పూజారి నిరంజన్ అమ్మవారి దర్శనం కల్పించిన తర్వాత వేదమంత్రాలతో ఆశీర్వాధించారు. అమ్మవారిప్రసాదాన్నిఅందించారు. అనంతరం దుశ్శాలువ, పూలమా లతో సత్కరించారు.

## సత్యవేడులో మార్చి 9న జాతీయ లోక్‌అదాలత్

**-రాజీమార్గంలో కేసుల నుండి విముక్తి పొందండి**

**సత్యవేడు, ఫిబ్రవరి 15, ప్రభాతవార్త:**

సత్యవేడు జూనియర్ సివిల్ జడ్జికోర్టు నందు రానున్న మార్చి నెల 09న జాతీయ లోక్ అదాలత్ నిర్వహించడం జరుగుతోందని ఇన్‌ఛార్జ్ జడ్జి గోపాలక్రిష్ణ తెలిపారు. గురువారం ఆయన పాత్రికేయ సమావేశంలో మాట్లాడుతూ క్రిమినల్ కేసులు, చెక్ బౌన్స్ కేసులు, వాహన ప్రమాదాల కేసులు, బ్యాంక్ కేసులకు సంబంధించి ఇరువర్గాల ప్రతివాదులు లోక్ అదాలత్ పాల్గొని తమ సమస్యలను పరిష్కరించుకోవచ్చని తెలిపారు. లోక్ అదాలత్ ద్వారా రాజీమార్గంలో కేసుల నుండి విముక్తి పొందాలని ఆయన కోరారు. ప్రజలకు, కక్షిదారులకు జాతీయ లోక్‌అదాలత్‌పై పూర్తి అవగాహన పెంపొందించేందుకు పోలీస్ శాఖ వారు కూడా తగిన విధంగా దృష్టి సారించాలని కోరారు.

## నల్లబ్యాడ్జిలు ధరించి ఉద్యోగుల నిరసన

**వడమాలపేట, ఫిబ్రవరి 15 ప్రభాతవార్త:**



ఉద్యోగుల పట్ల ప్రభుత్వ వ్యతిరేక విధానాలకు నిరసనగా ఏపీ జేఏసీ తలపెట్టిన నిరసన కార్యక్రమంలో భాగంగా వడమాలపేట మండలంలో ఉద్యోగుల గురువారం భోజన విరామ సమయంలో నల్లబ్యాడ్జిలు ధరించి నిరసన తెలియజేశారు. స్థానిక ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వ్యవసాయ కార్యాలయం, మండల పరిషత్ అభివృద్ధి కార్యాలయం వద్ద నిరసన తెలిపారు. ఈ సందర్భంగా పుత్తూరు తాలూకా ఏపీ జేఏసీ ప్రెసిడెంట్ గిరి ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 12 పీఆర్సీలో భాగంగా 30 శాతం ఐఆర్ మంజూరు చేయాలని, వేలాది కోట్ల జీపీఎఫ్, ఏపీ జీఎల్ఐ, ఎస్ఎల్, మొదలగు బకాయిలను తక్షణమే చెల్లించాలని డిమాండ్ చేశారు. వీటితో పాటు పలు డిమాండ్లను ఉద్యోగ ఉపాధ్యాయ పెన్షనర్ల, కాంట్రాక్టు ఉద్యోగుల పట్ల మొండి వైఖరిని విడనాడి సమస్యలను పరిష్కరించాలని ఈ నిరసనలు చేస్తున్నామని తెలియజేశారు. కార్యక్రమంలో తాలూకా అసోసియేట్ ప్రెసిడెంట్ లోకనాథం, జాయింట్ సెక్రటరీ కాత్యాయని, ఉద్యోగులు పాల్గొన్నారు.

## ఎప్పటికీ నేను మీ సేవకుడిని - ఎమ్మెల్యే మధుసూదన్‌రెడ్డి

**రేణిగుంట, ఫిబ్రవరి 15 ప్రభాతవార్త:**



తాను ఎప్పటికీ ప్రజాసేవకుడినేనని ఎమ్మెల్యే మధుసూదన్‌రెడ్డి అన్నారు. గురువారం రేణిగుంట మండలంలోని పలు ప్రాంతాల్లో సుడిగాలి పర్యటన చేసి అనేక అభివృద్ధి కార్యక్రమాల్లో పాల్గొన్నారు. ప్రతి చోట ఆయనకు ప్రజలు బ్రహ్మరథం పట్టి మంగళ హారతులతో స్వాగతం పలికారు. ఆయనను గజమాలతో సత్కరించారు. గుత్తివారిపల్లె, వెదల్లచెరువు, గురవరాజుపల్లి, కరకంబాడి పంచాయతీల్లో సచివాలయ భవనాలు, వెల్నెస్ సెంటర్లకు ప్రారంభోత్సవం చేశారు. మరికొన్ని నిర్మాణాలకు భూమిపూజ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వైసీపీ ప్రభుత్వానికి జగనన్న నవరత్నాల ద్వారా సంక్షేమ ఫలాలు అందుకున్న ప్రజల ఆశీస్సులు శ్రీరామరక్ష అన్నారు. కార్యక్రమాల్లో ఎంపీపీ హరిప్రసాద్‌రెడ్డి, జడ్పీటీసీ సంధ్యారాణి, మండల వైసీపీ అధ్యక్షుడు డా. గంగారి రమేష్, వైస్ ఎంపీపీ సుజాత, సింగిల్ విల్ట్ చైర్మన్ గణేష్‌రెడ్డి, జిల్లా వైసీపీ ముస్లిం మైనారిటీ అధ్యక్షుడు మహ్మద్ రసూల్, ముస్లిం మైనారిటీ వైసీపీ మండల అధ్యక్షుడు అబ్దుల్ ఖాదర్, ముస్లిం మైనారిటీ నేత షబ్బీర్ అహ్మద్, వైసీపీ సీనియర్ నేత జువ్వల దయాకర్‌రెడ్డి, వైసీపీ యువ నేతలు పన్నీరు కాలువ శ్రీధర్, రాజేష్‌రెడ్డి, తారకరామానగర్ వైసీపీ ఇన్‌చార్జి మన్యం శ్రీనివాస్‌రెడ్డి(ఎంఎస్ఆర్), రేణిగుంట సర్పంచ్ నాగేషం, గుత్తివారిపల్లి సర్పంచ్ మంజుల, వెదల్లచెరువుసర్పంచ్ శోభ, గురువరాజుపల్లి సర్పంచ్ షహనాజ్‌బి, కరకంబాడి సర్పంచ్ ఈశ్వరమ్మ, ఎంపీటీసీలు భాస్కర్‌రావు, కన్నయ్య, వైసీపీ నేతలు రహీం, బాబ్జిరెడ్డి, సాయిరెడ్డి, గిరిధర్‌రెడ్డి, సుదర్శన్‌రెడ్డి, వెంగలరాయుడు, చెంగయ్య, మునిరెడ్డి, లోకనాథరెడ్డి, ఢిల్లీరెడ్డి, శంకర్‌రెడ్డి, ప్రకాష్, చిన్నప్ప, కస్తూరి, మురగయ్య, కృష్ణమూర్తి, చంద్ర, రత్నమ్మ, రామ్మోహన్ స్వామి, తదితరులు పాల్గొన్నారు.

## రేణిగుంట సీఐగా మల్లికార్జున్



**రేణిగుంట, ఫిబ్రవరి 15 ప్రభాతవార్త:** రేణిగుంట అర్బన్ సీఐగా మల్లికార్జున్ గురువారం పదవీ బాధ్యతలు చేపట్టారు. శ్రీకాళహస్తి టూటౌన్ నుంచి బదిలీపై రేణిగుంటకు వచ్చారు. 2007వ సంవత్సరం నారాయణవనం పోలీస్‌స్టేషన్‌లో ఎస్ఐగా విధుల్లో చేరారు. 2017లో సీఐగా పదోన్నతి పొందారు. వివిధ ప్రాంతాల్లోపనిచేసిప్రస్తుతం రేణిగుంట సీఐగా వచ్చారు. శాంతిభద్రతల విష యంలో ఎట్టి పరిస్థితుల్లో రాజీపడనన్నారు. ఉన్నతాధికారుల ఆదేశాలను పాటిస్తూ విధులను నిర్వహిస్తామన్నారు.

## దరఖాస్తులకు ఆహ్వానం

**రేణిగుంట, ఫిబ్రవరి 15 ప్రభాతవార్త:**

ఆంధ్రప్రదేశ్ గిరిజన సంక్షేమ గురుకుల పాఠశాలల్లో ప్రవేశానికి దరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్లు నెల్లూరు ఐ టీడీపీ(యానాదులు) ప్రాజెక్టు అధికారి రాణిమండ ఓ ప్రకటనలో తెలిపారు. ఉమ్మడి చిత్తూరు జిల్లాలో రేణిగుంట, శ్రీకాళహస్తి, పాఠశాలల్లో ఖాళీలకు దరఖాస్తులు చేసుకోవాలని కోరారు. 5వ తరగతిలో శ్రీకాళహస్తి 80, రేణిగుంట పాఠశాలలో 80 ఖాళీలు ఉన్నాయన్నారు. 6వ తరగతి నుంచి 9 వరకు బ్యాక్లాగ్ పోస్టులు ఉన్నాయని తెలిపారు. వీటికి రిజర్వేషన్ అనుసరించి దరఖాస్తుల ఆహ్వానిస్తున్నామన్నారు. దరఖాస్తులు ఆన్‌లైన్‌లో 15 తేదీ నుంచి 10.4.2024 తేదీ వరకు అప్లై చేసుకోవచ్చన్నారు. వివరాలకు తిరుపతి జిల్లా గిరిజన సంక్షేమ శాఖ అధికారి 9492606731, రేణిగుంట ప్రిన్సిపాల్ 9441040199, శ్రీకాళహస్తి ప్రిన్సిపాల్ 9866662515 ఫోన్ నంబర్లకు సంప్రదించవచ్చన్నారు.

## కుతూహలమ్మ వర్ధంతి సందర్భంగా పేదలకు అన్నదానం

**తిరుపతి క్రీడ, ఫిబ్రవరి 15, ప్రభాతవార్త**

గుమ్మడి కుతూహలమ్మ ప్రథమ వర్ధంతి సందర్భంగా పేదలకు అన్నదానం కార్యక్రమం నిర్వహించారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ డిప్యూటి స్పీకర్ గుమ్మడి కుతూహలమ్మ ప్రథమ వర్ధంతి సందర్భంగా తిరుపతిలోని రుయా ఆసుపత్రి ప్రధాన ద్వారం వద్ద జెన్ అకాడమి ఏర్పాటు చేసిన అన్న వితరణ కార్యక్రమానికి కుతూహలమ్మ తనయుడు , వైఎస్ఆర్‌సిపి సత్యవేడు నియోజకవర్గం ఎమ్మెల్యే అభ్యర్థి నూకతోటి రాజేష్, జెన్ అకాడమి ఉపాధ్యక్షులు భానుప్రకాష్ రెడ్డి, గాంధిపురం సర్పంచ్ సెల్వం సామాజిక చెవిరెడ్డి మున్నారెడ్డి, హర్ష, భూషన్, జెన్ అకాడమి కార్యదర్శి చీనేపల్లి కిరణ్ కుమార్, సూర్యచరణ్, అచ్యుతానంద, క్రీడాకారులు పాల్గొని 500 వందల మంది పేదలకు అన్న వితరణ చేసారు.

## అమరావతి ఐఐటి - జేఈఈ అకాడమీ విద్యార్థులు విజయ దుందుభి

**తిరుపతి క్రీడ, ఫిబ్రవరి 15, ప్రభాతవార్త**



స్థానిక ఎయిర్ బైపాస్ రోడ్డులోని అమరావతి ఐఐటి - జేఈఈ అకాడమీ విద్యార్థులు జేఈఈ మెయిన్స్ 2024లో అత్యధిక ఫలితాలు సాధించి విజయకేతనం ఎగరవేశారని ఛైర్మన్ బివి కృష్ణా రెడ్డి పేర్కొన్నారు. తమ విద్యార్థులు టి. మనీదీప్ రెడ్డి 99.56 శాతం, పరంధామన్ గోకుల్ 99.45, కె. దర్శిని, గణపతి శెట్టి నిశ్చల 99.42, పి. తేజేష్ 99.33 షేక్ హాఫీఫా 99.31, చెరుకు కీర్తికేయన్ రెడ్డి 98.11, ఎల్ చందు 98.06 వంటి అత్యుత్తమ మార్కులు పాటు 28 మందికి పైగా విద్యార్థులు 95 శాతంకి పైగా మార్కులు పొంది సత్తా చాటారని తెలిపారు. విద్యార్థులను ఆయనతో పాటు డైరెక్టర్ పార్థివ్ రెడ్డి అభినందించారు.

# మఠం భూముల కబ్జాపై రెవెన్యూ కొరఢా

**-పేదోళ్ళకు ఒక న్యాయం....పెద్దోళ్ళకు ఒక న్యాయమా...-రెవెన్యూ అధికారులకు అడ్డుతిరిగిన ఆక్రమణదారులు**



తిరుపతిరూరల్, ఫిబ్రవరి15 ప్రభాతవార్త: తిరుపతిరూరల్ మండలం తుమ్మలగుంట గ్రామ పంచాయతీలో విలువైన మఠం భూములు కనుమరుగైతున్న విషయం తెల్సిందే. మఠం అధికారి రమేష్ నాయుడు ఆదేశాల మేరకు గురువారం తిరుపతి ఆర్డీఓ నిషాంత్‌రెడ్డి ఆధ్వర్యంలో మఠం భూములలో అక్రమ నిర్మాణాలపై కొరఢా ఝులిపించడానికి వెళ్ళి విఫలమైనట్లు సమాచారం. మఠం భూములలో పేదోళ్ళు నిర్మించుకున్న రేఖుల ఇండ్ల నిర్మాణాలపై రెవెన్యూ ప్రతాపం ఏమిటని ప్రశ్నించడంతో రెవెన్యూ సిబ్బంది వెనుదిరిగారు. అధికార పార్టీకి చెందిన నాయకులు మఠం భూములలో అపార్టుమెంట్స్ నిర్మించుకున్న అటు మఠం అధకారులు గానీ ఇటు రెవెన్యూ అధికారులు గానీ స్పందించక పేదోడు నిర్మించుకున్న రేఖుల షేడ్స్ నిర్మాణాలను తొలగించడంపై అంతర్యం ఏమిటని ప్రశ్నించారు. కోట్లాది రుపాయాలు విలువ చేసే ఖరీదైన ప్రభుత్వ భూములు కనుమరుగైతుంటే మఠం, రెవెన్యూ అధికారులు ఏమి చేస్తున్నారని ప్రశ్నించడంతో రెవెన్యూ అధికారులు తోకముడిచి వెనుదిరిగారు. హథీరాంజీ మఠం భూములు పరిరక్షించాలనే సదుద్దేశం ఉంటే అవిలాల, తుమ్మలగుంటలో వున్న ఖరీదైన మఠం భూములకు ఎందుకు రక్షణ కల్పించలేదని ఆక్రమణదారులు ప్రశ్నించారు. ఎవరి మెహర్బాని కోసం రెవెన్యూ అధికారులు తహతహ లాడటం సరికాదన్నారు. అధికార పార్టీకి అనుగుణంగా పని చేయడం అనవాయితీగా పని చేయడం రెవెన్యూ యంత్రాంగం అలవాటని ఏద్దేవ చేసారు. రెవెన్యూ అధికారులు మఠం భూములను చిత్తశుద్ధితో పరిరక్షించాలంటే మఠం భూములలో అక్రమ నిర్మాణాలను తొలగించాలన్నారు. తుమ్మలగుంటలో మఠం భూములలో ఆక్రమణలు తొలగింపు కార్యక్రమంలో తిరుపతి ఆర్డీఓ నిషాంత్‌రెడ్డి, తిరుపతిరూరల్ తహశీల్దార్ మెహబూబ్ చాంద్, ఆర్.ఐ. శివకుమార్ తదితరులు పాల్గొన్నారు.

# రహదారులకు మహనీయుల పేర్లు పెట్టడం శుభకరం

**టిటిడి చైర్మన్ భూమన కరుణాకర్‌రెడ్డి**



తిరుపతి కార్పొరేషన్, ఫిబ్రవరి 15, ప్రభాతవార్త : తిరుపతిలోని రహదారులకు తిరుమల వెంకటేశ్వర స్వామి వారికి సేవలందించిన మహనీయుల పేర్లను పెట్టడం శుభకరమని టిటిడి చైర్మన్ తిరుపతి ఎమ్మెల్యే భూమన కరుణాకర్ రెడ్డి అన్నారు. తిరుపతి మున్సిపల్ కార్పొరేషన్ కార్యాలయం ఎదురుగా నూతనంగా నిర్మించిన అచ్యుత్ దేవరాయ మార్గాన్ని గురువారం టిటిడి చైర్మన్, తిరుపతి ఎమ్మెల్యే భూమన కరుణాకర్ రెడ్డి, ముఖ్య అతిధిగా తిరుపతి మున్సిపల్ కార్పొరేషన్ మేయర్ డాక్టర్ శిరీష, కమిషనర్ అధితి సింగ్, డిప్యూటీ మేయర్ భూమన అభినయ్‌రెడ్డి, ముద్రనారాయణలు ప్రారంభించారు. ఈ సందర్భంగా టిటిడి చైర్మన్, ఎమ్మెల్యే భూమన కరుణాకర్ రెడ్డి మాట్లాడుతూ తిరుపతిలోని నూతన రహదారులకు మహనీయులు పేర్లను పెట్టడం వల్ల ఒక ఆధ్యాత్మిక వాతావరణం ప్రారంభమైందన్నారు. డిప్యూటీ మేయర్ భూమన అభినయ్ రెడ్డి మాట్లాడుతూ తిరుపతి నగరంలో అనేక సంవత్సరాలుగా ప్రజలు ఎదుర్కొంటున్న ట్రాఫిక్ సమస్యలకు తెర దించుతూ 18 మాస్టర్ ప్లాన్ రోడ్లను తీసుకురావడం జరిగిందని, అభివృద్ధిలో భాగంగా నగరంలో అనేక ప్రాంతాల్లో ఇన్నర్ రోడ్లను, ఫ్రీ లెఫ్టలను నిర్మించడం జరిగిందన్నారు. మున్సిపల్ మేయర్ శిరీష, కమిషనర్ అధితి సింగ్ మాట్లాడుతూ 51 లక్షల రూపాయిల వ్యయంతో నిర్మించిన సిసి రోడ్లు అచ్యుత దేవరాయల మార్గము అందుబాటులోకి రావడం వలన ఒక మంచి కనెక్టవిటీ రహదారి ప్రజలకు ఉపయోగంలోకి వచ్చిందన్నారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు రామస్వామి వెంకటేశ్వర్లు, బస్వాగీత, స్టాండింగ్ కౌన్సిల్ సభ్యులు ఎస్‌కె బాబు, కార్పొరేటర్లు పునీత, నరేంద్రనాధ్, తిరుపతి మునిరామిరెడ్డి, సూపరింటెండెంట్ ఇంజనీర్ తిరుమాలిక మోహన్, మున్సిపల్ ఇంజనీర్ వెంకట్రామిరెడ్డి, డిఈ విజయకుమార్ రెడ్డి, నాయకులు కట్టా గోపి యాదవ్, బస్వా బాలసుబ్రమణ్యం, దేవదానం, దినేష్ రాయల్, బాలిశెట్టి కిశోర్, తలారి రాజేంద్ర, సురేష్, శ్యామల తదితరులు పాల్గొన్నారు.

## హంసవాహనంపై ఊరేగిన... భద్రావతి సమేత భావనారుషీస్వామి

నారాయణవనం, ఫిబ్రవరి 15 ప్రభాతవార్త :మండలకేంద్రంలోని నారాయణవనం మేజర్ పంచాయితీ ఎగువపద్మాశాలీవీధిలో వెలసిన భద్రావతి సమేత భావనారుషీస్వామి వారి వార్షిక బ్రహ్మోత్సవాల్లో భాగంగా మూడవ రోజు గురువారం రాత్రి 9గంటలకు హంసవాహనంపై స్వామి,అమ్మవారు ఘనంగా ఊరేగారు. హంసవాహనంపై మేళతాళాలు, మంగళవాయిద్యాలు బాణసంచా వేడుకల నడుమ ఘనంగా ఊరేగించారు. భక్తులు అడుగడుగునా టెంకాయహారతులు, నైవేద్యం సమర్పించుకున్నారు. భక్తులకు స్వామివారి ప్రసాదాలను అందించారు. ఈ కార్యక్రమంలో ఉత్సవ కమిటీ సభ్యులు ఉపాధ్యక్షులు కంచి మునస్వామి, బొజ్జా మునిరాఘవులు, అర్చకులు వాసుదేవ నవీన్‌కుమార్‌శర్మ, ఉమ్మడిశెట్టి బొజ్జాసుబ్రమణ్యం, కమిటీ సభ్యులు, భక్తులు పాల్గొన్నారు.

## ఫైప్‌లైన్ లీకేజీతో కలుషితమవుతున్న మంచినీరు..!



నారాయణవనం, ఫిబ్రవరి 15 ప్రభాతవార్త :మండలంలోని పాలమంగళం ఉత్తరపు కండ్రిగలో ఫైప్‌లైన్ లీకేజీతో గత మూడు నెలలుగా మంచినీరు కలుషితమవుతున్న పట్టించుకోవడం లేదు. ఫైఫ్‌లైన్ లీకేజీతో మంచినీటిలో కలుషిత నీరు చేరడంతో ప్రజలకు రోగాలు వస్తున్నట్టు చెబుతున్నారు. ఇప్పటికే సర్పంచ్‌కి, పంచాయతీ కార్యదర్శికి సమస్యను వివరించిన పట్టించుకోవడం లేదని వాపోయారు. ఇప్పటికైనా ఫైప్‌లైన్ లీకేజీని బాగు చేయకపోతే ప్రజలు మరింత మంది రోగాల బారిన పడకతప్పదని వాపోతున్నారు. ఇప్పటికైనా మండల స్థాయి అధికారులు స్పందించి మరమ్మతు పనులు చేయాలని డిమాండ్ చేస్తున్నారు.

## మెరుగైన జీవన ప్రమాణాలు అందించేందుకే పార్కులు :మంత్రి



నగరి, ఫిబ్రవరి 15 ప్రభాతవార్త: వినోదంతో పాటు మెరుగైన జీవన ప్రమాణాలు అందించేందుకే పార్కులు నిర్మించినట్లు మంత్రి రోజా అన్నారు. గురువారం కుశస్థలీనది గట్టున ఆహ్లాదకరంగా సిద్ధం చేసిన డాక్టర్ వైఎస్ఆర్ తుడా పార్కును ఆమె ప్రారంభించారు. పార్కులో ఏర్పాటుచేసిన మహానేత విగ్రహాన్ని ఆవిష్కరించి పూలదండ వేసి నివాళులర్పించారు. చిన్నారుల ఆటల పరికరాలు, వాకింగ్‌కు సిద్ధం చేసిన మెడికేటెడ్ రాళ్ళ ట్రాక్, వినూత్నంగా నాటిన మొక్కలు, పచ్చదనం ఉట్టిపడే పచ్చిక మైదానాలను స్థానిక నాయకులు, కార్యకర్తలతో కలసి ఆమె పరిశీలించారు. పార్కులో ఆటలాడుకున్న చిన్నారులతో కాసేపు ముచ్చటించారు. ప్రతి రోజు పార్కులో కాసేపు ఆడుకుంటే ఆనందంతో పాటు ఆరోగ్యం వస్తుందని వారికి సూచించారు. ప్రస్తుత ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక పుత్తూరులో రూ.1.10 కోట్ల వ్యయంతో మున్సిపల్ పార్కు ఏర్పాటు చేయడంతో పాటు రూ.24 లక్షల వ్యయంతో చిల్డ్రన్ పార్కుకు ప్రహరీగోడ నిర్మిస్తున్నామన్నారు. రూ.39.5 లక్షల వ్యయంతో వడమాలపేటలో తుడా పార్కు ప్రారంభించడం జరిగిందన్నారు. పార్కును నగరి ప్రజలు సద్వినియోగం చేసుకోవాలన్నారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ నీలమేఘం, వైస్ చైర్మన్ బాలన్, వెంకటరత్నంరెడ్డి, మున్సిపల్ కమిషనర్ మంజునాథ్‌గౌడ్, తుడా డీఈ కృష్ణారెడ్డి, మున్సిపల్ కౌన్సిలర్లు, కో-ఆప్షన్ సభ్యులు, పార్టీ శ్రేణులు పాల్గొన్నారు.

## ఈక్రాప్‌లో పంటల వివరాలను నమోదు చేయించండి

**-జిల్లా కలెక్టర్ డా. జి. లక్ష్మీశ**



ఏర్పేడు,ఫిబ్రవరి15 ప్రభాతవార్త; జిల్లాలో ప్రతి రైతు పొలాల్లో సాగుచేస్తున్న పంటల వివరా లను రైతు తమ పొలంలో నిలబడి యాప్‌లో పోటో దిగి ఈ క్రాప్‌లో నమోదు చేయించు కోవాలని జిల్లా కలెక్టర్ డా.జి.లక్ష్మీశ రైతులకు సూచించారు. గురువారం ఆయన మండలం లోని ఈక్రాప్‌లో నమోదు చేయించుకున్న రైతుల పంట పొలాలను క్షేత్రస్థాయిలో సంబంధిత అధికారులతో కలసి పరిశీలించారు. ఈసందర్భ ంగా మండలంలోని నాగంపల్లి, నచ్చనేరి, అంజిమేడు గ్రామాల్లో ఈక్రాప్ బుకింగ్ చేసుకున్న రైతులతో ఆయన మాట్లాడారు. ఈక్రాప్‌లో పంటలను నమోదు చేసుకోవడం ద్వారా వర్షాలు, వరదల సమయంలో పంట నష్టాలు కలిగితే ప్రభుత్వ సాయం అందుతుందని తెలిపారు. చర్యలు తీసుకొని తగినన్ని అందుబాటులో ఉండేలా చూస్తామని తెలిపారు. ఈకార్యక్రమంలో జిల్లా వ్యవసాయాధికారి ప్రసాద్‌రావు, సహాయ సంచాలకులు రమేష్‌రెడ్డి, మండల వ్యవసాయాధికారి షణ్ముగం, ఆర్ ఎస్ డిటి సంతోష్, రైతులు తదితరులు పాల్గొన్నారు.

## రాజధాని ఫైల్స్ చిత్ర ప్రదర్శన నిలిపివేత

కుప్పం, ఫిబ్రవరి 15 ప్రభాతవార్త : కుప్పం పట్టణంలోని ఎస్ఆర్ఎం థియేటర్‌లో గురువారం విడుదలైన రాజధాని ఫైల్స్ చిత్ర ప్రదర్శనను రెవెన్యూ అధికారులు నిలిపివేయించారు. ఉదయం మార్నింగ్‌షో కోసం టికెట్లు ఇచ్చి కొంత మేర చిత్రాన్ని ప్రదర్శిస్తున్న తరుణంలో చిత్ర ప్రదర్శనపై హైకోర్టు స్టే విధించిన నేపథ్యంలో రెవెన్యూ అధికారులు హుటాహుటిన థియేటర్ వద్దకు చేరుకుని చిత్ర ప్రదర్శన నిలిపేశారు.

## అమ్మవారిని దర్శించిన డిప్యూటీ సిఎం, ఎంపి

తిరుచానూరు, ఫిబ్రవరి 15, ప్రభాతవార్త : తిరుచానూరు పద్మావతి అమ్మవారిని డిప్యూటీ సిఎం నారాయణస్వామి, తిరుపతి ఎంపి గురుమూర్తి దర్శించుకున్నారు. వీరిని ఆలయ ఏఈఓ రమేష్, సూపరింటెండెంట్ మధుసూదన్ ఘనంగా స్వాగతించి దర్శన ఏర్పాట్లు చేశారు. దర్శన అనంతరం ఆశీర్వాద మండపం వద్ద ఆలయ అధికారులు తీర్థప్రసాదాలు అందజేసారు.



## రథసప్తమి ఏర్పాట్లు పరిశీలించిన ఉన్నతాధికారులు



తిరుచానూరు, ఫిబ్రవరి 15 ప్రభాతవార్త : తిరుచానూరు పద్మావతి అమ్మవారి ఆలయంలో నేడు జరగనున్న రథసప్తమి వేడుకలకు వివిధ శాఖల ఉన్నతాధికారులు సమీక్ష సమావేశం ఏర్పాటు చేసారు. ఇందులో భాగంగా గురువారం ఉదయం పోలీస్ శాఖ టిటిడి, విజిలెన్స్ అధికారులు ముందస్తు జాగ్రత్తలు చేపట్టారు. రథసప్తమికి విచ్చేయుచున్న అధిక భక్తులు దృష్ట్యా ప్రత్యేక క్యూలైన్లు ఏర్పాటు చేశారు. ఉదయం నుండి సాయంత్రం వరకు నిర్విరామంగా సప్తవాహనాలపై అమ్మవారు అధిరోహించి తిరుమాడ వీధులలో భక్తులకు అభయమివ్వనున్నారు. ఈ సందర్భంగా సిఐ శ్రీకాంత్ రెడ్డి, ఏవిఎస్ఓ సైలేంద్రబాబు తిరుమాడ వీధులలోని వాహనాలను చిరు వ్యాపారులను తొలగించారు. మాడవీధుల చుట్టూ వున్న గేట్లను బంధించి మాడవీధులను పూర్తిగా వారి ఆధీనంలో తీసుకున్నారు. రథసప్తమి సందర్భంగా తిరుచానూరు సూర్య నారాయణ స్వామి ఆలయంలో ప్రత్యేక కూలైన్సు పొడిగించారు. ఈ కార్యక్రమంలో ఏఈఓ రమేష్, సూపరింటెండెంట్ శేషగిరి, ఆర్జిత ఇన్స్పెక్టర్ గణేష్, ప్రసాదం ఇన్స్పెక్టర్ ప్రసాద్, ఎస్ఐ వెంకటసుబ్బయ్య, విఐ రామమోహన్, ఇతర అధికారులు పాల్గొన్నారు.

## రథసప్తమి వేడుకలకు... శ్రీకల్యాణ వెంకన్న ఆలయంలో సర్వంసిద్ధం



తిరుపతిరూరల్, ఫిబ్రవరి15 ప్రభాతవార్త: తుమ్మలగుంటలో వెలసిన శ్రీకల్యాణ వెంకన్న ఆలయం... రథసప్తమి వేడుకలకు సర్వం సిద్ధం చేసారు. సూర్య జయంతిని పురస్కరించుకుని శుక్రవారం తుమ్మల గుంట వెంకన్న ఆలయంలో ఘనంగా నిర్వహించనున్నారు. శుక్రవారం ఉదయం 5:30గంటలకు సూర్యప్రభవాహనం, 9గంటల నుండి 10 గంటల వరకు చిన శేషవాహనం, 11 గంటల నుంచి 12 గంటల వరకు గరుడ వాహనం, మధ్యాహ్నం 1గంట నుండి 2గంటల వరకు హనుమంత వాహనం, మధ్యాహ్నం 2గంటలపైన చక్రస్నానం, సాయంత్రం 4గంటలకు కల్పవృక్ష వాహనం, 6గంటలకు సర్వభూపాల వాహనం, రాత్రి 8గంటలనఎ చంద్ర ప్రభ వాహనాలపై స్వామి ఊరేగనున్నారు.

## ఆలయాల నిర్మాణంతో దివ్యానుభూతి



తిరుమల,ఫిబ్రవరి 15ప్రభాతవార్తప్రతినిధి: రాష్ట్రంలోని వెనుకబడిన తరగతుల ప్రజలు ఉన్న ప్రాంతాల్లో ఆలయాలు నిర్మించిన తరువాత దివ్యానుభూతి కలిగిందని గ్రామస్థులు తమ అభిప్రాయాలను తెలియజేశారని టిటిడి ఈఓ ఏవి ధర్మారెడ్డి పేర్కొన్నారు. టిటిడి శ్రీవాణి ట్రస్ట్‌ద్వారా సమరసత సేవ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఇటీవల మత్స్యకార, గిరిజన, వెనుకబడిన ప్రాంతాల్లో 320 ఆలయాల నిర్మాణం పూర్తయిందన్నారు.శ్రీవాణి ట్రస్ట్ నిధులతో నిర్మించిన ఆలయాల సామాజిక తనిఖీలనంతరం గురువారం సాయంత్రం టిటిడి పరిపాలన భవనంలో టిటిడి జెఇఒ వీరబ్రహ్మం, ఎఫ్ఎసిఎఓ బాలాజీ, డిఎల్ఓ జస్టిస్ వీరరాజు, సిఎఓ శేషశైలేంద్ర, ధార్మిక ప్రాజెక్టుల ప్రోగ్రామ్ అధికారి రాజగోపాల్‌తో టిటిడి ఇఒ ఏవి ధర్మారెడ్డి సమావేశమయ్యారు.

## నీలకంఠేశ్వరుని ఆలయానికి కుంబాభిషేకం



శ్రీకాళహస్తిరూరల్,ఫిబ్రవరి 15 ప్రభాతవార్త : శ్రీకాళహస్తీశ్వరాలయానికి అనుబంధంగా ఊరందూరు గ్రామంలో వెలసిన నీలకంఠేశ్వరస్వామి ఆలయానికి 30 సంవత్సరాల తరువాత కుంబాభిషేకాన్ని నిర్వహించారు. ఆలయ ఇఓ కె.యస్.రామారావు సారథ్యంలో ఏర్పాటు చేసిన కార్యక్రమాల్లో మూడు రోజుల పాటు ఏర్పాటు చేసిన కలశాలను ఉద్వాసన గావించారు. వేదపండితులు వేద మంత్రాలను చదువుతుండగా పునీతమైన కలశాల నీటితో విమాన గోపురంపై ఏర్పాటు చేసిన కలశాన్ని అభిషేకించారు.ఈ సందర్భంగా చైర్మెన్ అంజూరు తారక శ్రీనివాసులు మాట్లాడుతూ స్థానికులు పరిపాలించినపుడు నీలకంఠేశ్వరుని పట్టించుకోలేదని తాను శాసనసభ్యుడు బియ్యపు మధుసూధనరెడ్డి చొరవతో రూ.30లక్షలతో మరమ్మతులు చేయించానని వివరించారు.ఈ కార్యక్రమాల్లో ఇఓ కె.యస్.రామారావు,బోర్డు సభ్యులు మున్నారాయల్, బుల్లెట్‌శ్యాం, రమాప్రభ, కొందూరు సునీత,లక్ష్మీ, పసల సుమతి, ప్రత్యేకాహ్వానితులు చింతామణి పాండు,శ్రీదేవి, దేవస్థానం స్థానాచార్యులు డాక్టర్ స్వామినాధన్ గురుకుల్, ప్రధానార్చకులు సంబంధం గురుకుల్, కరుణాకర్ గురుకుల్,ఉప ప్రధానార్చకులు దక్షిణామూర్తి, పౌరోహితులు అర్ధగిరి, గోవిందశర్మ, చందూశర్మ, రాఖీ శర్మ, స్థానికులు కొందూరు నంద,కంతా ఉదయ్‌కుమార్, లక్ష్మీపతి, మాజీ సర్పంచ్ దయాకర్‌రెడ్డి, నీలకంఠారెడ్డి భాస్కర్‌ముదిరాజ్ తదితరులు పాల్గొన్నారు.

## నాకే టిక్కెట్లు ఖరారైంది...ఢిల్లి బయలుదేరిన కోలా



శ్రీకాళహస్తి,ఫిబ్రవరి 15 ప్రభాతవార్త : శ్రీకాళహస్తి నియోజకవర్గంలో ఏ పార్టీ తరపున ఎవరు పోటీ చేస్తారనేది ప్రశ్నార్ధకం,చర్చనీయాంశంగా మారింది. గురువారం శ్రీకాళహస్తి నియోజకవర్గ బిజెపి నాయకుడు, రాష్ట్ర కార్యదర్శి కోలా ఆనంద్‌కుమార్ ఈ సారి ఉమ్మడి అభ్యర్థిగా పోటీ చేస్తానని వివరించారు. ఈ మేరకు గురువారం ఆయన ఢిల్లి బయలు దేరి వెళ్ళారు. ఈ సందర్భంగా కోలా ఆనంద్ మాట్లాడుతూ తెలుగుదేశం, జనసేన,బిజెపి ఉమ్మడి పొత్తులో భాగంగా శ్రీకాళహస్తి నియోజవర్గాన్ని బిజెపి కోరుకుంటుందని వివరించారు.ఈ మేరకు తనకు దిల్లి నుంచి పిలుపు వచ్చిందని తాను వెళుతున్నానని తెలిపారు.

## వన్నెకుల క్షత్రియ విజయోత్సవ సభ

శ్రీకాళహస్తి, ఫిబ్రవరి 15 ప్రభాతవార్త : వన్నెకుల క్షత్రియ కులానికి వన్నెతెచ్చిన రష్ ఆస్పత్రి అధినేత, ఎంఎల్‌సి డాక్టర్ సిపాయిసుబ్రమణ్యంకు పలువురు వన్నెకులక్షత్రియ నాయకులు, కార్యకర్తలు కృతజ్ఞతలు తెలిపారు. పట్టణంలోని పంచాయతీరాజ్ అతిధిగృహంలో నియోజకవర్గంలోని వన్నెకుల క్షత్రియులు, వన్నెకుల క్షత్రియుల జైత్రయాత్ర కృజ్ఞత సభను నిర్వహించారు. ఈసందర్భంగా పలువురు వన్నెకులక్షత్రియుల నాయకులు మాట్లాడుతూ ఈనెల 11న జరిగిన వన్నెకుల క్షత్రియజైత్రయాత్ర మరియు మహాసభ అత్యంత వైభవంగా నిర్వహించారన్నారు. నియోజకవర్గంలో అందరు ఐకమత్యంతో ఉండడం వన్నెకుల క్షత్రియ నాయకులు ఎంఎల్‌సి డాక్టర్ సిపాయిసుబ్రమణ్యం గౌరవాధ్యక్షతన నిర్వహించామన్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిధిగా విచ్చేసిన ఎంఎల్ఏ బియ్యపు మధుసూధన్‌రెడ్డి, ఎంపి మోపిదేవి వెంకట రమణలు పాల్గొనడం సంతోషమన్నారు. అయితే ప్రతిపక్ష నాయకులు తమ సభ సరిగా నిర్వహించలేదంటూ విమర్శలు చేయడంపై ఆగ్రహం వ్యక్తం చేశారు.

## నేదురుమల్లి విగ్రహ ఏర్పాట్ల పరిశీలన



వాకాడు, ఫిబ్రవరి 15, ప్రభాతవార్త: మాజీ ముఖ్యమంత్రి డాక్టర్ నేదురుమల్లి జనార్ధన్ రెడ్డి జయంతి సందర్భంగా ఏర్పాటు చేస్తున్న విగ్రహ ఏర్పాట్లను గురువారం ఆయన తనయుడు రాష్ట్ర కమ్యూనిటీ డెవలప్మెంట్‌బోర్డుచైర్మన్,వెంకటగిరి వైకాపా సమన్వయకర్త నేదురు మల్లి రాంకుమాం రెడ్డి పరిశీలించారు. ఈ నెల 20న జనార్ధన్ రెడ్డి జయంతి సందర్భంగా విగ్రహ ప్రతిష్ట ఆవిష్కరణ జరగనుంది.ఆయన వెంట వాకాడు సొసైటీ చైర్మన్ దామోదర్ రెడ్డి, వాకాడు సర్కిల్ ఇన్స్పెక్టర్ హరికృష్ణ, వాకాడు ఉప సర్పంచ్ రాజాశేఖర్‌రెడ్డి, పెంచల్ రెడ్డి, గూడూరు సుధాకర్ రెడ్డి, నాగూర్ రెడ్డి, వాకాటి రవికుమార్ తదితరులున్నారు.

## బి.సిల పుట్టినిల్లు తెలుగుదేశం

**విద్యావంతులకు ఒక్క చాన్స్ ఇవ్వండి**

**జిడి నెల్లూరు ఇన్‌చార్జి దేశం అభ్యర్థి డాక్టర్ వి.యం.థామస్**



కార్వేటినగరం,ఫిబ్రవరి 15 ప్రభాతవార్త: రాష్ట్రంలో బి.సిలకు పుట్టినిల్లు తెలుగుదేశం పార్టీ అని గంగాధర నెల్లూరు నియోజకవర్గ ఇన్‌చార్జి దేశం అభ్యర్థి డాక్టర్ వి.యం.థామస్ అన్నారు. కార్వేటినగరంలోని తెలుగుదేశం పార్టీ కార్యాలయం నుండి పురవీధుల్లో ర్యాలీగా వెళ్ళి హింధూ,ముస్లీం కళ్యాణ మండపంలో జయహో బి.సిల సంఘం సమావేశాన్ని నియోజకవర్గ బి.సి సెల్ అధ్యక్షులు మేళం రవియాదవ్ ఆధ్వర్యంలో నిర్వహించారు. డాక్టర్ వి.యం థామస్ మాట్లాడుతూ చంద్రబాబు నాయుడు రాష్ట్రాన్ని అభివృద్ధి చేస్తే నేను నియోజకవర్గాన్ని మంచిగా అభివృద్ధి చేస్తామన్నారు. నియోజకవర్గం బాగుపడాలంటే నాలాంటి బాగా చదువుకున్న వ్యక్తికి ఒక్కచాన్స్ ఇచ్చి చూడాలని కోరారు. నేను గెలిస్తే గతంలో నాయకత్వం వహించిన నాయకుల బండారం బయటపడుతుందని జిమ్మిక్కులు చేస్తున్నారన్నారు. నన్ను గెలిపిస్తే నియోజకవర్గంలోని ప్రతి గ్రామానికి మినరల్ వాటర్ అందిస్తానని,ఇంటింటికి కొళాయిలు వేయిస్తామన్నారు. డిప్యూటీ సిఎం నారాయణస్వామి అతని కుటుంబాన్ని అభివృద్ధి చేసుకుంటున్నాడే తప్ప ప్రజలకు ఉపయోగపడింది శూన్యమన్నారు. ఈ సందర్భంగా జిడినెల్లూరు బిసి సెల్ అధ్యక్షులు మేళం రవియాదవ్ మాట్లాడుతూ బిసిలు ఐక్యతగా వుండి అరెస్టులు,హత్యలు ఎదుర్కొవాలని,బిసిలకు ప్రభుత్వం చేసింది ఏమీలేదని ఆయన అన్నారు. డాక్టర్ థామస్‌ను రిటైర్డ్ విఆర్ఓ,నియోజకవర్గ బలిజ సంఘం అధ్యక్షులు, సీనియర్ దేశం నాయకులు కొప్పేటి ప్రసాద్ ఘనంగా సన్మానించారు. కార్యక్రమం లో జిడినెల్లూరు అబ్జర్వర్ వై.ప్రకాష్,జిల్లా ప్రధాన కార్యదర్శి కోదండయాదవ్,జిల్లా బిసిసెల్ అధ్యక్షులు షణ్ముగంరెడ్డి, వెంకటేష్ యాదవ్, శ్రీదర్‌యాదవ్,కోలా జయచంద్ర,కిషన్‌చంద్,మండల అధ్యక్షులు చెంగల్ రాయల్‌యాదవ్,జనార్ధన్‌రాజు,బీగాల రమేష్,రాజేంద్రరెడ్డి, త్యాగరాజు, జగన్నాధం, పవన్‌కుమార్, మనోవా, మురళి, మునికృష్ణ, యోనా, కరుణాకరన్, చెంగల్‌రాయల్, దేవారెడ్డి, సందాని, నౌషద్, కార్యకర్తలు, నాయకులు,అభిమానులు పాల్గొన్నారు.

## మంత్రి పెద్దిరెడ్డి చొరవతో 17 కోట్ల బిల్లులు మంజూరు

**- ఎమ్మెల్సీ,జిల్లా వైకాపా అధ్యక్షుడు భరత్**



కుప్పం, ఫిబ్రవరి 15 ప్రభాతవార్త : రాష్ట్ర అటవీ, గనుల శాఖ మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి చొరవతో ట్యాంకర్లతో నీటిని సరఫరా చేసిన పార్టీ నేతలు, కార్యకర్తలకు 17 కోట్ల బిల్లులు మంజూరైనట్లు ఎమ్మెల్సీ, జిల్లా వైకాపా అధ్యక్షుడు భరత్ పేర్కొన్నారు. గురువారం స్థానిక క్యాంప్ కార్యాలయంలో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. గత నాలుగేళ్లగా మంచినీటి బిల్లుల విషయంగా సమస్య నెలకొందన్నారు. ఇటీవలే నీటి సరఫరాదారులు మంత్రి పెద్దిరెడ్డిని కలసి తమ ఆవేదన తెలియజేశారన్నారు. దీంతో స్పందించిన మంత్రి పెద్దిరెడ్డి విజయవాడలో ఉన్నతాధికారులతో చర్చించి పట్టుబట్టి బిల్లులు మంజూరయ్యేలా చర్యలు తీసుకున్నారన్నారు. పెద్దిరెడ్డి రామ చంద్రారెడ్డిలకు ఎమ్మెల్సీ భరత్ ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఎన్నికల సమయంలో బిల్లులు మంజూరు అయిన నేపథ్యంలో ఇబ్బందులు పడ్డ నేతలు, కార్యకర్తలకు బిల్లులు అందడం పట్ల ఆయన హర్షం వ్యక్తం చేశారు.

## వైయస్ఆర్ ఆసరాతో మహిళ ముఖాలలో ఆనందం

**-రాష్ట్ర పర్యాటకశాఖా మంత్రివర్యులు ఆర్‌కె రోజా**



నింద్ర,ఫిబ్రవరి 15 ప్రభాతవార్త :రాష్ట్ర ముఖ్యమంత్రి వైయస్ జగన్‌మోహన్‌రెడ్డి డ్వాక్రా మహిళలకు ఆసరా పథకం అందజేయడంతో వారి ముఖాలలో ఆనందం కనిపించిందని రాష్ట్ర పర్యాటకశాఖా మంత్రివర్యులు ఆర్‌కె రోజా తెలిపారు. గురువారం మండల కేంద్రంలో నాలుగో విడత వైయస్ఆర్ ఆసరా పథకాన్ని రాష్ట్ర పర్యాటకశాఖా మంత్రివర్యులు ఆర్‌కె రోజా చెక్కును అందజేసారు. ఈసందర్భంగా ఆమె మాట్లాడుతూ వైయస్ జగన్‌మోహన్‌రెడ్డి తన పాదయాత్ర సందర్భంగా మహిళలు తన యొక్క కష్టాన్ని తెలపడంతో 2019వ సంవత్సరంలో అధికారంలో వచ్చిన వెంటనే డ్వాక్రా మహిళలు తీసుకున్న రుణాన్ని నాలుగు విడతలుగా పూర్తి చేస్తానని వాగ్దానం మేరకు ఇచ్చిన మాట ప్రకారంగా నాలుగు విడతలుగా పూర్తి చేసి మాటనిలబెట్టుకున్నారని తెలిపారు. సచివాలయం వాలంటీరు వ్యవస్థతో ప్రజల చెంతకే పాలన తీసుకొని వెళ్ళారని అన్నారు. ఈకార్యక్రమంలో యంపిపి దీపాజలంధర్‌రాజు, యంపిడిఓ భవాని, తహశీల్దారు నాగమణి,డిటి నాగరాజు, మండల వైకాపా కన్వీనర్ వేణురాజు,వైకాపా రాష్ట్ర యువజన కార్యదర్శి శ్యామ్‌లాల్, సచివాలయ వైకాపా కన్వీనర్ బాబురెడ్డి,వైస్‌యంపిపి శుభరామ్,కో ఆప్షన్ మెంబరు అనిల్,సింగల్‌విండో చేర్మన్ మునిక్రిష్ణారెడ్డి, విద్యాశాఖాధికారి శ్రీధర్‌రాజు,ఎపియం చంద్రకళ, యంపిటిసి విజేష్ నాయకులు దామోధరం, తోయజాక్షిరెడ్డి, సుబ్రమణ్యంయాదవ్, మేరీజయ రామ్, శివలింగ ఆచ్చారి, వీరయ్యనాయుడు, దినకర్, నామదేవరెడ్డి, సుదాకర్, సంపత్, మల్లీఖార్జున్ నాయుడు, సిసిలు ప్రభాకర్,గిరి, తదితరులు పాల్గొన్నారు.

# గుట్టు చెప్పుడు కాకుండా గ్రావెల్‌తో అక్రమ కట్టడాలు

**రాత్రి వేళ గుట్టు చెప్పుడు కాకుండా గ్రావెల్‌తో అక్రమ కట్టడాల నిర్మాణాలు**

వరదయ్యపాలెం, ఫిబ్రవరి 15 ప్రభాతవార్త : వరదయ్యపాలెం మండలం చిన్న పాండూరు పంచాయితీ పరిధిలోని వికెఆర్‌పై కాలనీ చెరివి రోడ్డు నందు అక్రమంగా గ్రావెల్ రాత్రికి రాత్రి అక్రమ కట్టడాలు నిర్మాణాలు జోరు అందుకుంటున్నాయి. ఇరుగులం గ్రామానికి చెందిన జేసిబి యజమాని అధికార పార్టీ నాయకుల అండదండలతో అడ్డు అదుపు లేకుండా అక్రమ కట్టడాలు ప్రోత్సహించే రెవెన్యూ, పోలీసు అధికారులకు డబ్బులు చెల్లించి రాత్రి వేల గ్రావెల్ ఒక ట్రాక్టర్ 1000 రూపాయిలు లెక్కన అమ్ముతున్నారు. అదే అదునుగా అక్రమ కట్టడాలకు సంబంధించి పిల్లర్ గుంటలు తవ్వి అక్రమ కట్టడాలను కట్టే వారికి సహకరించడం వంటి పనులు చేస్తూ అక్రమ సంపాదనకు అధికార పార్టీ నాయకులు ఏమి చేసినా అడిగే వారు కరువైయ్యారు. ఇప్పటికే వికెఆర్‌పై కాలనీలో అక్రమ కట్టడాలపై అనేక సార్లు వార్త కథనాలలో వస్తున్న వార్తలకు అధికారుల స్పందన ఏమో కానీ కాసులు దండుకొనే పనిలో నిమగ్నమైయ్యారని స్థానికులు చర్చించుకుంటున్నారు. అంబేద్కర్ భవన నిర్మాణం, అంగన్వాడి కేంద్రం, పేరంటాలమ్మ గుడి, వాటర్ ట్యాంక్లకు సంబంధించిన ఒక ఒకరా స్థలం ఇప్పటికే కబ్జాకు గురై తహశీల్దార్‌కు ఫిర్యాదు చేయడం జరిగింది. దానిపైన చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చి అక్కడ ఎలాంటి కట్టడాలు కట్టకూడదని చెప్పారు. తహశీల్దార్ చెప్పిన తరువాత ఇటీవల ఉన్నత పదవి నిమిత్తం మార్పు జరిగి నూతన తహశీల్దార్ వస్తే మనల్ను ఏమి చేయలేరు అని అధికార పార్టీ నాయకులు రెవెన్యూ అధికారులు వస్తే ఎంతో కొంత ఇస్తే సరిపోతుంది అని వారి మాటను కూడా లెక్క చేయకుండా అక్రమ కట్టడాలు నిర్మించే అక్రమార్కుల దౌర్జన్యాలకు అడ్డు అదుపు లేకుండా పోతుంది. అధికారులు కూడా నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తున్నారు. ఇకనైనా అధికారులు స్పందించి దీనిపై చర్యలు తీసుకోవాలని అక్కడ గ్రామ ప్రజలు కోరుతున్నారు.